



# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | మంగళవారం 02-06-2026 | సంపుటి - 28 | సంచిక -07 | రూ : 4 | పేజీలు: 8




# జూన్ 15 తర్వాత కేంద్రంపై యుద్ధమే

ఆదిలాబాద్ : రైతులు పండించే పంటలను పూర్తిగా కొనుగోలు చేస్తామని..ఎవరూ అధైర్యపడొద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ఇళ్లులేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని, తొలివిడత కింద 1.25 లక్షల గృహప్రవేశాలు చేశామని, సెప్టెంబరు 17న మరో లక్ష ఇళ్లను ప్రారంభిస్తామని చెప్పారు. కుమురంభీం జిల్లా కాగజ్‌నగర్ ఎక్స్‌రోడ్డు సమీపంలో సోమవారం రాత్రి ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. 'ఐటీడీఏ పరిధిలోని గూడేలు, తండాల్లో ఇళ్లులేని పేదలందరికీ రాజకీయాలకతీతంగా స్పెషల్ డ్రైవ్ కింద ఇళ్లను నిర్మించి ఇస్తాం. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇళ్లు లేని అర్హుల జాబితా తయారుచేసే బాధ్యత ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలు సహా ఇన్‌ఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుదే. మంజూరు బాధ్యత నాది. ఇప్పటికే గృహప్రవేశాలు చేసిన వారికి నిధులను ఖాతాల్లో వేశాం. ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులకు ఫీజులు చెల్లింపుల్లో, విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వటంలో కొంత జాప్యం జరిగి ఉండొచ్చుకానీ ఇందిరమ్మ లబ్ధిదారుల నిధుల విడుదలతో జాప్యం చేయలేదు. రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లను మంజూరు చేస్తున్నాం. గత ప్రభుత్వాలు మంజూరుచేసి మధ్యలో వదిలేసిన ఇళ్లనూ నిర్మించి ఇస్తాం.

**ఐ డోంట్ కేర్**

తుమ్మిడిహెట్టి విషయమై నేను మహారాష్ట్ర సీఎం ఫడణవీస్‌కు లేఖ రాస్తే స్పందించడం లేదు. ఏడాదిగా ప్రయత్నాలు చేస్తున్నా ఆయన అంతరంగం ఏమిటో, అభ్యంతరమేంటో చెప్పటం లేదు. మహారాష్ట్ర ప్రభుత్వమిచ్చే భూమితో ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాలకు మేలు జరుగుతుంది. అంతర్రాష్ట జల వివాదాలను పరిష్కరించుకోవాలని ప్రధాని నరేంద్రమోదీ చెప్పారు. ఫడణవీస్ సమస్యను పరిష్కరించకపోతే మహారాష్ట్రకే ప్రమాదం. రాష్ట్రం తరఫున దూతగా వ్యవహరించాల్సిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించడం లేదు. ఆయన ఆలోచనా తెలియడం లేదు. కిషన్‌రెడ్డికి నేను నచ్చకపోవచ్చు. ఆయన చీకటి మిత్రుడు కేసీఆర్‌కూ నచ్చకపోవచ్చు. ఫడణవీస్‌కూ నేను గుర్తుకురాకపోవచ్చు. కిషన్‌రెడ్డి ఇప్పటికైనా స్పందించాలి. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కోసం కేవలం రెండువేల ఎకరాల భూమిని కేటాయించేలా మహారాష్ట్రను ఒప్పించలేరా. పరిహారం ఎంతైనా మేం భరిస్తాం. మీతో రావడానికి సిద్ధం. ఇప్పటికైనా స్పందించండి.. లేదంటే మీ సంగతి తేలుస్తాం. పోలవరం ప్రాజెక్టు కోసం ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను ప్రధాని ఆంధ్రాలో కలిపారు. మరి ఇంత చిన్న సమస్య మోదీకి తెలియదా. మేం పంచాయితీ కోరుకోవటం లేదు.పరిష్కారం కోరుకుంటున్నాం.

# ఎల్పీజీ ధరల మోత

న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీ సర్కారు ఒకటో తారీఖున దేశ ప్రజలకు మరోసారి షాకిచ్చింది. దేశంలో ఎల్పీజీ ధరలు మళ్లీ పెంచింది. ప్రభుత్వ రంగ చమురు సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధరను రూ.42 పెంచింది. దీంతో ఢిల్లీలో ఒక సిలిండర్ ధర రూ.3,113.50కు చేరింది. అలాగే ఐదు కిలోల ఫ్రీ ట్రేడ్ ఎల్పీజీ సిలిండర్‌పై కూడా రూ.11 పెరిగి.. ధర రూ.821.50కు ఎగబాకింది. పెరిగిన ధరల ప్రభావాన్ని వ్యాపార సంస్థలు, చిన్న హోటళ్లు, రెస్టారెంట్లు, టీ దుకాణాలు, హాస్టళ్లు వంటి వాణిజ్య వినియోగదారులు నేరుగా ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈ అదనపు భారం చివరకు వినియోగదారుల పైనే పడే అవకాశం ఉంది. ఇప్పటికే దేశంలో పెరిగిన నిత్యావసర ధరలతో ఆర్థికంగా పెను భారాన్ని మోస్తున్న సామాన్యుడికి.. గ్యాస్ ధరల వరుస వడ్డనలు మరింత షాక్ ఇస్తున్నాయి.

**ప్రధాన నగరాల్లో ధరలు ఇలా..**

దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో కమర్షియలు సిలిండర్ ధరలు ఒక్కోలా ఉన్నాయి. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతా లో రూ.53.50 పెంపు అమల్లోకి రావడంతో ధర రూ.3,255.50కు ఎగబాకింది. ఇక తెలంగాణలోని హైదరాబాద్‌లో వాణిజ్య సిలిండర్‌పై రూ.52 పెరిగి.. దాని ధర రూ.3,315కు చేరుకుంది. పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో వీటి ధరలు రూ.3,251.50, విశాఖపట్నంలో రూ.3,146.50కి ఎగబాకాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు పెరగడం, పశ్చిమాసియాలో యుద్ధ ఉద్రిక్తతలు తీవ్రమవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు చమురు సంస్థలు చెప్తున్నాయి. ఇజ్రాయిల్ ఇరాన్ ఘర్షణలు, హార్ముజ్ జలసంధి ద్వారా చమురు రవాణాపై ఆంక్షలు ప్రపంచ ఇంధన మార్కెట్‌ను కుదిపేస్తున్నాయి. ఫలితంగా బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 93 డాలర్లకు పైగా చేరింది. భారత్ తన చమురు అవసరాల్లో సుమారు 88 శాతం దిగుమతుల పైనే ఆధారపడుతోంది. ఈ నేపథ్యంలో మోడీ సర్కారు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోని కారణంగా అంతర్జాతీయ ధరల పెరుగుదల దేశీయ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపుతోందని విశ్లేషకులు చెప్తున్నారు.

**మోడీ సర్కారు వైఫల్యం.. ప్రజలపై భారం**

ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో ముందు చూపుతో వ్యవహరించాల్సిన మోడీ సర్కారు అటు వైపుగా ఆలోచనలు చేయలేదన్న విమర్శలు ఉన్నాయి. ఇంధన ధరల విషయంలో కేంద్ర ప్రభుత్వం దీర్ఘకాలిక వ్యూహం రూపొందించడంలో విఫలమైందని విమర్శలు సర్వత్రా వ్యక్తమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్ లో ధరలు తగ్గినప్పుడు దాని ప్రయోజనాన్ని వినియోగదారులకు అందించని మోడీ సర్కారు... ధరలు పెరిగిన ప్రతీసారీ ప్రజలపై భారం మోపుతోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ముఖ్యంగా చిరువ్యాపారులు, వలస కార్మికులు వినియోగించే 5 కిలోల సిలిండర్ ధర పెంపు సామాన్య వర్గాలపై మరింత ఒత్తిడి తీసుకువస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. యుద్ధాలు, అంతర్జాతీయ సంక్షోభాలు, దిగుమతి ఆధారిత ఇంధన విధానం, ప్రభుత్వానికి ఒక ప్రణాళిక లేకపోవడం వంటి కారణాలతో దేశ ప్రజలు మళ్లీ ధరల భారాన్ని మోయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# నేడు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

హైదరాబాద్ : తెలంగాణ 13వ రాష్ట్రావతరణ దినోత్సవ వేడుకల నేపథ్యంలో హైదరాబాద్, మల్కాజ్‌గిరి, సైబరాబాద్ మూడు కమిషనరేట్ల పోలీస్ అధికారులు అప్రమత్తమయ్యారు. మంగళవారం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ప్రభుత్వం ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమైంది. సికింద్రాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్స్‌లో ఉదయం 8గంటల నుంచి 10గంటల వరకు వేడుకలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో గవర్నర్, ముఖ్యమంత్రితోపాటు మంత్రులు, వీఐపీలు, వీవీ ఐపీలు, ప్రముఖులతోపాటు నగరవాసులు పాల్గొంటున్నారు. దాంతో మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో సుమారు 1140 మందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సివిల్ విభాగం నుంచి 507, ట్రాఫిక్ విభాగం నుంచి 358, సీఎస్‌డబ్ల్యు, ఏఆర్, టీజీఎస్‌పీతోపాటు అదనపు బలగాలను మోహరించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల కార్యక్రమాన్ని ముగ్గురు డీసీపీలు, నలుగురు అదనపు డీసీపీలు, 8 మంది ఏసీపీలు ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తారని మల్కాజ్‌గిరి సీపీ బి.సుమతి తెలిపారు. 49 మంది సీఐలు, 88 సబ్‌ఇన్‌స్పెక్టర్లు, 723 మంది పోలీస్ సిబ్బందితోపాటు ఎస్‌వోటీ, ఆక్టోపస్ బృందాలు, ఎస్‌బీ, ఐటీ సెల్ బృందాలు పనిచేస్తామని తెలిపారు. మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా షీ బృందాలను రంగంలోకి దించామన్నారు. డాగ్‌స్క్వాడ్స్, బాంబ్ స్క్వాడ్స్‌ను ఉపయోగిస్తున్నామని తెలిపారు. మారణాయుధాలు, ప్రమాదాలకు అస్కారం కల్గిన వాటిని లోనికి అనుమతించబోమన్నారు. ప్రతి ఒక్కరిపైనా నిఘా ఉంటుందని, అదనంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని సీపీ తెలిపారు. నగరంలో వివిధ ప్రాంతాల్లో ఉదయం 7గంటల నుంచి 12గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని, నగర వాసులు, వాహనదారులు పోలీసులకు సహకరించాలని కోరారు. పాసులున్న వారు పోలీసులు సూచించిన విధంగా పార్కింగ్ ఏరియాలో వాహనాలను పార్క్ చేసి లోనికి వెళ్లాలని కోరారు. అనుమానితులపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు.

# మళ్లీ ఉద్రిక్తం

దుబాయ్: పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తత తలెత్తింది. ఇరాన్‌లోని రాడార్, డ్రోన్ కేంద్రాలపై అమెరికా వైమానిక దాడులు చేసింది. ప్రతిగా కువైట్‌లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడింది. అయితే ఈ దాడులను అడ్డుకున్నామని రెండు దేశాలు ప్రకటించుకున్నాయి. మరోవైపు ఇరాక్‌వద్ద రవాణా నౌకపై దాడి జరిగింది. అటు ఇజ్రాయెల్, లెబనాన్ మధ్య తీవ్ర ఘర్షణలు జరుగుతున్నాయి. తాత్కాలిక కాల్పుల విరమణను ఉల్లంఘిస్తూ తరచూ ఇలా దాడులు జరుగుతుండటంతో చర్చలు, ఒప్పందంపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. లెబనాన్‌పై దాడులు కొనసాగితే కాల్పుల విరమణకు విఘాతం కలుగుతుందని, చర్చలను నిలిపేస్తామని ఇరాన్ హెచ్చరించింది. అయితే ఆ హెచ్చరికలను తాను లెక్కచేయబోనని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్‌లోని గెరుక్, ఖెష్మ్ ద్వీపంపై శని, ఆదివారాల్లో అమెరికా వైమానిక దాడులు చేసింది. అక్కడి గగనతల రక్షణ వ్యవస్థలపై, గ్రౌండ్ కంట్రోల్ స్టేషన్‌పై, ఇరాన్ పోర్టులను దిగ్బంధనాన్ని దాటుకుని వచ్చిన నౌకలపై దాడులు చేసేందుకు సిద్ధంగా ఉన్న రెండు డ్రోన్లపై దాడులు చేశామని అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. అంతర్జాతీయ జలాల్లో తిరుగుతున్న తమ ఎంక్యూ1 డ్రోన్‌ను కూల్చివేయడంతోపాటు ఇరాన్ రెచ్చగొట్టే చర్యలకు ప్రతిగా ఈ దాడులు చేసినట్లు తెలిపింది. తమ టెలికమ్యూనికేషన్ వ్యవస్థపై అమెరికా దాడి చేసినట్లు ఇరాన్ ప్రకటించింది. ఇరాన్ నుంచి సోమవారం ఉదయం దూసుకొచ్చిన డ్రోన్, క్షిపణిని అడ్డుకోవడానికి గగనతల రక్షణ వ్యవస్థను వినియోగించామని కువైట్ ప్రకటించింది. ఇరాన్ నుంచి వచ్చిన రెండు బాలిస్టిక్ క్షిపణులను కూల్చి వేశామని అమెరికా వెల్లడించింది. బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించిన ఒక వీడియో ఫుటేజ్‌ను ఇరాన్ విడుదల చేసింది. ఈ క్షిపణిపై మూసివేసిన హర్మూజ్ జల సంధి చిత్రం.. దానిపై గాయపడ్డ ట్రంప్ ఫొటోను ఉంచింది. 'ఈ ప్రాంతం నుంచి తుది అమెరికా సైనికుడు వెళ్లేవరకూ' అని క్యాప్షన్‌ను రాసింది. గాంబియా రవాణా నౌక ఉమ్ ఖజర్ ఇంజిన్‌పై అమెరికా క్షిపణితో దాడి చేసింది. దీంతో భారీ శబ్దంతో అక్కడ పేలుడు సంభవించింది. అమెరికా తరచూ తన స్టాండ్‌ను మార్చుకుంటోందని ఇరాన్ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బాఘే ఆరోపించారు. ఒప్పందంపై సోమవారం ఉదయం మరోసారి ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఒప్పందాన్ని ఇరాన్ కోరుకుంటోందని తెలిపారు. ఇది అమెరికాతోపాటు తమతో ఉన్న వారికి మంచిదని అభిప్రాయపడ్డారు. హర్మూజ్ నుంచి 3 వారాల్లో 70 నౌకలను పంపించామని అమెరికా వెల్లడించింది. ఆదివారం రాత్రి లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఆరుగురు మృతి చెందారు. ఇజ్రాయెల్ ఉత్తర ప్రాంతంపై రాకెట్లు, క్షిపణులతో హెజ్‌బొల్లా విరుచుకుపడింది.

# ప్రమాదంలో తెలంగాణ అస్తిత్వం

హైదరాబాద్ : రాష్ట్ర ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ బిడ్డలకు బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (కేసీఆర్) తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను ఆయన స్మరించుకుని నివాళులు అర్పించారు. ఈ మేరకు కేసీఆర్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ప్రజల మీద దశాబ్దాల పాటు సాగిన అణచివేతపై పోరాడి, అనేక ఆవాంతరాలను అధిగమించి, శాంతియుతమైన పార్లమెంటరీ పంథాలో, ప్రజాస్వామ్య యుతంగా కొట్లాడి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని పేర్కొన్నారు. పదేండ్ల అనతికాలంలోనే సకల జనుల సంక్షేమం, సమస్త రంగాల సమగ్ర ప్రగతిని సాధించి, తెలంగాణను దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దామని తెలిపారు. ప్రగతికి చిరునామాగా మారిన తెలంగాణ అస్తిత్వం తిరిగి మరోసారి ప్రమాదంలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సమాజాన్ని హెచ్చరించారు. ప్రతీప శక్తులనుంచి తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదని పేర్కొన్నారు. తెలంగాణకు బీఆర్‌ఎస్ ఎల్లప్పుడూ రక్షణ కవచంగా నిలుస్తుందని కేసీఆర్ పునరుద్ఘాటించారు. స్వరాష్ట్ర సాధనలోనూ, ఆ తర్వాతి పదేండ్ల పునర్నిర్మాణంలోనూ చూపిన స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు మరింత గుణాత్మకంగా పెరిగే దిశగా పాలనా ప్రాధాన్యతలను ఎంచుకోవాలని సూచించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తూ, వారిలో విశ్వాసం నింపాల్సిన బాధ్యత ప్రస్తుత పాలకులపై ఉందని స్పష్టం చేశారు.తెలంగాణ రైతన్న సంక్షేమం వ్యవసాయాభివృద్ధి నిరంతరం కొనసాగించాల్సిన బాధ్యతను పాలకులు విస్మరించకూడదని తెలిపారు. తెలంగాణ ప్రగతి పథంలో దూసుకుపోవాలనీ, పచ్చని పాడి పంటలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రైతాంగం, శ్రమజీవులు, సబ్బండ వర్గాలు,సకల జనుల జీవితాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండాలని కోరారు.

# మన వాటా.. మనకు దక్కాల్సిందే!

హైదరాబాద్: ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొంటాయని వాతావరణ శాఖ నివేదిస్తున్న నేపథ్యంలో.. కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటా దక్కేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఎగువ రాష్ట్రాలు డ్యామ్‌లు నిండిన తర్వాతే నీళ్లు వదిలే విధానాన్ని పాటిస్తే మనకు ఇబ్బందులు ఎదురవుతాయని సీఎం పేర్కొన్నారు. మహారాష్ట్ర, కర్ణాటకల్లోనూ వర్షాభావ పరిస్థితులు నెలకొనేలా ఉన్నందున.. అంతర్ రాష్ట్ర జలాల్లో ప్రొ రేటా ప్రకారం తెలంగాణకు రావాల్సిన వాటా వచ్చేలా ఆయా రాష్ట్రాల అధికారులతో ముందుగానే చర్చించి తగిన కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి.. నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. వర్షాకాల సన్నద్ధతపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. కోయినా డ్యామ్ నీటిని మహారాష్ట్ర వంద శాతం జల విద్యుత్ ఉత్పత్తికే వినియోగిస్తోందని.. ఆ మొత్తం నీటిని తీసుకొని, వారికి అవసరమైన విద్యుత్‌ను మనం సరఫరా చేసే అంశంపై ఆ రాష్ట్ర అధికారులతో చర్చించాలని సీఎస్ రామకృష్ణారావును సీఎం ఆదేశించారు.

*** విద్యుత్ ఉత్పత్తిలో తెలంగాణ వాటాపై నివేదిక**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "గోదావరి నుంచి ఏటా వేల టీఎంసీల జలాలు సముద్రం పాలవుతున్నాయి. అయితే, ఆ వరదంతా చాలా స్వల్ప కాలంలోనే వస్తోంది. ఈ నేపథ్యంలో ఇటు గోదావరి, అటు ప్రాణహితల వైపు నుంచి వచ్చే వరదను ఎలా మళ్లించాలనే దానిపై స్పష్టమైన విధానం రూపొందించాలి. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు నిర్మించిన సీలేరు, తుంగభద్ర డ్యామ్‌ల నుంచి ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌లో తెలంగాణకు రావాల్సిన వాటాపై నివేదిక రూపొందించాలి. రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌ల గేట్ల మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలి. ఈ వర్షాకాలంలో ఎక్కడైనా డ్యామ్‌ల విషయంలో ఇబ్బందులు తలెత్తితే.. సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు. గేట్ల మరమ్మతులు, నిర్వహణకు సంబంధించి ఇప్పటికే రూ.300 కోట్లు విడుదల చేశామని ఆర్థిక శాఖ అధికారులు వివరించగా.. ఎన్ని నిధులు అవసరమైనా వెంటనే కేటాయించాలని సీఎం ఆదేశించారు.

# సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త జడ్జీలు

సర్వోన్నత న్యాయస్థానానికి ఐదుగురు కొత్త న్యాయమూర్తులు నియమితులయ్యారు. నలుగురు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు, ఒక సీనియర్ న్యాయవాదిని సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమించాలంటూ కొలీజియం చేసిన సిఫార్సులకు కేంద్ర ప్రభుత్వం సోమవారం ఆమోదముద్ర వేసింది. ఈ నియామకాలకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపినట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపుల అనంతరం రాజ్యాంగంలోని ఆర్టికల్ 124(2) ప్రకారం ఈ నియామకాలు జరిగాయని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మే 22, 27 తేదీల్లో జరిగిన సమావేశాల్లో సుప్రీంకోర్టు కొలీజియం ఈ ఐదుగురి పేర్లను పదోన్నతి కోసం కేంద్రానికి సిఫార్సు చేసింది. కొత్తగా నియమితులైన వారిలో పంజాబ్, హరియాణా హైకోర్టు చీఫ్ జస్టిస్ షీల్ నాగు, బాంబే హైకోర్టు చీఫ్ జస్టిస్ శ్రీ చంద్రశేఖర్, మధ్యప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ సచ్‌దేవా, జమ్మూకశ్మీర్, లడఖ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ అరుణ్ పల్లి ఉన్నారు. వీరితో పాటు సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్ వి. మోహనను కూడా నేరుగా సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించారు. దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా పరిష్కరించే లక్ష్యంతో ఇటీవల కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను పెంచిన విషయం తెలిసిందే. ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) కాకుండా న్యాయమూర్తుల సంఖ్యను 33 నుంచి 37కి పెంచుతూ రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో తాజా నియామకాలకు ప్రాధాన్యత ఏర్పడింది. కొత్తగా నియమితులైన న్యాయమూర్తులు వివిధ హైకోర్టులలో విశేష అనుభవం ఉంది. జస్టిస్ నాగు 2011 నుంచి జస్టిస్ చంద్రశేఖర్, జస్టిస్ సచ్‌దేవా, జస్టిస్ పల్లి 2013 నుంచి న్యాయమూర్తులుగా సేవలందిస్తున్నారు.

# మారుతున్న రియల్ ఎస్టేట్.. పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్‌గా 8 నగరాలు!

భారత రియల్ ఎస్టేట్ రంగంలో ఒక స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఇప్పటివరకు పెట్టుబడిదారులకు స్వర్గధామాలుగా ఉన్న ముంబై, ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్ వంటి మెట్రో నగరాల నుంచి దృష్టి నెమ్మదిగా టైర్ II నగరాల వైపు మళ్లుతోంది. మౌలిక సదుపాయాల విస్తరణ, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, పెరుగుతున్న ఉపాధి అవకాశాలతో ఈ నగరాలు రియల్ ఎస్టేట్ వృద్ధికి కొత్త చోదక శక్తులుగా మారుతున్నాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ నగరాల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా భవిష్యత్తులో మంచి మూలధన వృద్ధి, అద్దె రూపంలో అధిక రాబడి పొందేందుకు అపారమైన అవకాశాలున్నాయి.

**టైర్-II నగరాల వైపే ఎందుకు?**

దేశవ్యాప్తంగా టైర్ II నగరాల్లో కనిపిస్తున్న రియల్ ఎస్టేట్ బూమ్‌కు అనేక కారణాలున్నాయి. కేంద్ర ప్రభుత్వ స్మార్ట్ సిటీస్ మిషన్, అమృత్ వంటి పథకాల కింద ఈ నగరాల్లో మౌలిక సదుపాయాలు గణనీయంగా మెరుగుపడుతున్నాయి. కొత్త మెట్రో లైన్లు, ఎక్స్‌ప్రెస్‌వేలు, విమానాశ్రయాల నిర్మాణం వాటి రూపురేఖలను మార్చేస్తున్నాయి. పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు పెరగడం, ప్రజల జీవనశైలిలో మార్పులు రావడం కూడా గిరాకీని పెంచుతోంది. అన్నింటికంటే ముఖ్యంగా, మెట్రో నగరాలతో పోలిస్తే ఇక్కడ ఆస్తుల ధరలు అందుబాటులో ఉండటం పెట్టుబడిదారులను ఎక్కువగా ఆకర్షిస్తోంది. నివాస గృహాలతో పాటు వాణిజ్య సముదాయాలకు కూడా డిమాండ్ ఊపందుకుంది.

*** వృద్ధి పథంలో దూసుకెళుతున్న 8 నగరాలు**

1. ఇందోర్ (మధ్యప్రదేశ్): దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన నగరంగా ఖ్యాతి గాంచిన ఇండోర్, బలమైన ఆర్థిక వృద్ధి, అద్భుతమైన మౌలిక సదుపాయాలతో దూసుకుపోతోంది. సూపర్ కారిడార్, విజయ్ నగర్ వంటి ప్రాంతాలు హాట్‌స్పాట్‌లుగా ఉన్నాయి.
2. లక్నో (ఉత్తరప్రదేశ్): మెట్రో విస్తరణ, ఎక్స్‌ప్రెస్‌వేల నిర్మాణంతో లక్నో వేగంగా రూపాంతరం చెందుతోంది. గోమతి నగర్ ఎక్స్‌టెన్షన్, షహీద్ మార్గం వంటి ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు జోరందుకున్నాయి.
3. జైపూర్ (రాజస్థాన్): ఢిల్లీ ముంబై పారిశ్రామిక కారిడార్‌లో వ్యూహాత్మకంగా ఉండటం జైపూర్‌కు కలిసొస్తోంది. ఇక్కడ నివాస, అద్దె గృహాలకు డిమాండ్ బాగా పెరిగింది.
4. కోయంబత్తూరు (తమిళనాడు): దక్షిణ భారతదేశంలో తయారీ, ఐటీ రంగాలకు కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. అవినాశి రోడ్, శరవణంపట్టి కారిడార్లు కీలక ప్రాంతాలుగా ఉన్నాయి.
5. నాగ్‌పూర్ (మహారాష్ట్ర): ముంబైనాగ్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌వే ఈ నగరం దశను మార్చింది. లాజిస్టిక్స్, పారిశ్రామిక కేంద్రాల ఏర్పాటుతో నివాస, అద్దె మార్కెట్లలో బలమైన వృద్ధిని నమోదు చేస్తోంది.
6. భువనేశ్వర్ (ఒడిశా): తూర్పు భారతదేశంలో విద్య, ఐటీ, పరిపాలనా కేంద్రంగా ఎదుగుతోంది. స్మార్ట్ సిటీ కార్యక్రమాలు ఇక్కడ రియల్ ఎస్టేట్ రంగానికి ఊతమిస్తున్నాయి.
7. సూరత్ (గుజరాత్): వస్త్ర, వజ్రాల పరిశ్రమలకు ప్రసిద్ధి చెందిన సూరత్‌లో పట్టణీకరణ వేగంగా సాగుతోంది. అందుబాటు ధరలు, స్థిరమైన జనాభా పెరుగుదల ఇక్కడి వృద్ధికి కారణాలు.
8. విశాఖపట్నం (ఆంధ్రప్రదేశ్): పోర్ట్ ఆధారిత ఆర్థిక వ్యవస్థ, విస్తరిస్తున్న ఐటీ రంగం, పెరుగుతున్న పారిశ్రామిక కార్యకలాపాలు విశాఖను తూర్పు తీరంలో ఒక ఆకర్షణీయమైన నగరంగా నిలుపుతున్నాయి. మౌలిక సదుపాయాల మెరుగుదల ఇక్కడి రియల్ ఎస్టేట్ రంగానికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తోంది.




# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | మంగళవారం 02-06-2026 | సంపుటి - 28 | సంచిక -07 | రూ : 4 | పేజీలు: 8


## నేడు రాష్ట్ర ఆవిర్భావ
# దినోత్సవ వేడుకలు

- ప్రతి ఒక్కరిపైనా నిఘా
- అదనపు బలగాల మోహరింపు
- పోలీసులకు సహకరించాలన్న సీపీ బి.సుమతి

2లో




## జూన్ 15 తర్వాత
# కేంద్రంపై యుద్ధమే





- ధాన్యం తీసుకోకుంటే కిషన్‌రెడ్డి ఇంటి ముందు కుప్పలు పోస్తాం
- కుమురంభీం జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరిక
- పంట మొత్తం కొంటామని రైతులకు భరోసా
- సెప్టెంబరు 17న మరో లక్ష గృహ ప్రవేశాలు చేస్తామని వెల్లడి

ఆదిలాబాద్ : రైతులు పండించే పంటలను పూర్తిగా కొనుగోలు చేస్తామని..ఎవరూ అధైర్యపడొద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ఇళ్లులేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని, తొలివిడత కింద 1.25 లక్షల గృహప్రవేశాలు చేశామని, సెప్టెంబరు 17న మరో లక్ష ఇళ్లను ప్రారంభిస్తామని చెప్పారు. కుమురంభీం జిల్లా కాగజ్‌నగర్ ఎక్స్‌రోడ్డు సమీపంలో సోమవారం రాత్రి ఏర్పాటుచేసిన తరువాయి 2లో

## ప్రమాదంలో...
# తెలంగాణ అస్తిత్వం



- ప్రతికూల శక్తుల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
- ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

2లో



# మన వాటా.. మనకు దక్కాల్సిందే!

- ఎగువ రాష్ట్రాలతో ముందస్తుగా సమన్వయం చేసుకోవాలి
- అంతర్ రాష్ట్ర జలాలు ప్రొ రేటా ప్రకారం డ్యామ్‌లవారీగా విడుదలపై చర్చించాలి
- యుద్ధప్రాతిపదికన గేట్ల మరమ్మతులు పూర్తి చేయాలి
- తాగు నీటికి ఎట్టిపరిస్థితుల్లోనూ ఇబ్బందులు రానీయొద్దు
- వర్షా కాల సన్నద్ధతపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు


2లో

## ఎల్పీజీ...
# ధరల మోత



- వాణిజ్య సిలిండర్‌పై రూ.42 పెంపు
- ఐదు కిలోల ఎఫ్‌టీఎల్ సిలిండర్‌పై రూ.11 వడ్డన
- దేశ ప్రజలకు మోడీ సర్కారు మరో షాక్
- అంతర్జాతీయ చమురు సంక్షోభం పేరుతో సామాన్యుడిపై భారం

2లో



# మళ్లీ ఉద్రిక్తం

- ఇరాన్‌పై అమెరికా వైమానిక దాడి
- కువైట్‌పై ఇరాన్ క్షిపణుల వర్షం

2లో



2లో

## సుప్రీంకోర్టుకు
# ఐదుగురు కొత్త జడ్జీలు

- నలుగురు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు, ఒక సీనియర్ న్యాయవాదికి పదోన్నతి
- సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సులను ఆమోదించిన కేంద్ర ప్రభుత్వం
- 'ఎక్స్' వేదికగా నియామకాలను ప్రకటించిన కేంద్ర న్యాయశాఖ మంత్రి
- పెండింగ్ కేసుల పరిష్కారం కోసం ఇటీవల పెంచిన జడ్జీల సంఖ్య

## మారుతున్న
# రియల్ ఎస్టేట్

పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్‌గా 8 నగరాలు!

2లో



- రియల్ ఎస్టేట్ పెట్టుబడులు మెట్రోల నుంచి టైర్II నగరాలకు మళ్లుతున్నాయి
- మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ పథకాలు ఈ నగరాల పురోగతికి కారణం
- తక్కువ ధరల్లో ఆస్తులు, అధిక రాబడికి ఆస్కారం ఉండటంతో పెరుగుతున్న ఆసక్తి
- విశాఖపట్నం సహా దేశంలోని 8 నగరాలు రియల్ ఎస్టేట్ వృద్ధికి కేంద్రాలుగా మార్పు

## అమెరికా-ఇజ్రాయెల్ భద్రతపై
# ఇరాన్ ప్రభావం

- ఏఐ సాయంతో హిబ్రూ భాషలో ఫిషింగ్ మెసేజ్‌లు
- F-35 యుద్ధ విమానాల సమాచారం కోసం జెమినీ వాడకం
- క్షిపణులు, డ్రోన్ల నావిగేషన్ సిస్టమ్‌లో ఏఐ సాంకేతికత
- యూఏఈ, బహ్రెయిన్‌లో అమెజాన్ క్లౌడ్ డేటా సెంటర్లపై డ్రోన్ దాడులు



2లో

# జర్నలిస్టు సమస్యలపై కలెక్టర్, ఎస్పీలకు వినతి



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:జిల్లాలోని వివిధ పత్రికలు, న్యూస్ ఛానల్స్‌లో పనిచేస్తున్న జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అనుబంధ ఐజెయు ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజులకు వినతిపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా జాతీయ కౌన్సిల్ సభ్యులు రమణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన ప్రతి జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు మంజూరు చేయాలని, జర్నలిస్టులకు ఇండ్ల స్థలం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, జర్నలిస్టులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని కోరారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో, కళాశాలలో 50% ఫీజు రాయితీ, జర్నలిస్టు కుటుంబాలకు ప్రైవేటు వైద్యశాలలో రాయితీతో కూడిన వైద్య సౌకర్యం అందించాలన్నారు. అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు రైల్వే పాస్ పునరుద్ధరించాలని, జర్నలిస్టు వాహనాలకు పోలీస్ స్టిక్కర్ ఏర్పాటు చేయాలని, ప్రతి జర్నలిస్టులకు బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు జె.వెంకటరత్నం, కార్యదర్శి జునుమాల రమేష్, ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి నాగచంద్ర, ఐజేయూ జిల్లా సభ్యులు పాల్గొన్నారు.

# మున్సిపాల్ నూతన కమిషనర్ బాధ్యతలు స్వీకరణ



జనగామ,ప్రజాస్ఫూర్తి : జనగామ మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా సి.హెచ్. రాజశేఖర్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ఛైర్పర్సన్ దంపతులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం, కమిషనర్ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న పౌర సేవల పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పారదర్శకం గా, ప్రజలకు మెరుగైన సేవలు అందేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. పట్ట ణ అభివృద్ధి, పరిశుభ్రత, మౌలిక వస తుల మెరుగుదల పై ప్రత్యేక దృష్టి సా రించి ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పని చేస్తామని కమిషనర్ పేర్కొన్నారు.

# మహిళా సంఘాలకు రూ.5 కోట్ల ఆర్థిక చేయూత



జయశంకర్ భూపాలపల్లి జిల్లా,ప్రజాస్ఫూర్తి : మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం భూపాలపల్లి పట్టణంలోని మహిళా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 42 మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు, ఇందిరా మహిళా శక్తి యూనిట్ల కోసం మొత్తం రూ.5 కోట్ల చెక్కును ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ఎంఆర్వో, లీడ్ బ్యాంక్ మేనేజర్, మున్సిపల్ కమిషనర్, డీఎంసీ, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అవగాహన కార్యక్రమంలో ఏ ఓ వాణి



కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: కూసుమంచి మండలంలోని గైగోల్లపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి శ్రీమతి రామడుగు వాణి రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పంట అవశేషాలను తగలబెట్టడం ద్వారా కలిగే అనర్థాలు వాటిని ఏ విధంగా భూమిలో కలియదున్నాలి అనే అంశంపై రైతులకు వివరించడం జరిగింది. అనంతరం నిషేధిత హెచ్ టి పత్తి సాగు, విత్తనాల కొనుగోలులో తీసుకోవలసిన జాగ్రత్తలు, విచక్షణా రహితంగా ఎరువులను వాడటం వలన కలిగే అనర్థాలు,నానో ఎరువుల వినియోగం,నకిలీ విత్తనాలపై అవగాహన కల్పించడం జరిగింది. గ్రామాలలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కానీ, మరెవరైనా వ్యక్తులు గాని విత్తనాలను అనుమతి లేకుండా విక్రయిస్తున్నట్లయితే వ్యవసాయ శాఖ వారికి వెంటనే సమాచారం అందించాలని తెలియజేశారు.అనంతరం రైతులతో పంట అవశేషాలు ఇకపై తగలబెట్టబోమని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనూష సైదులు, వ్యవసాయ విస్తరణ అధికారి అవినాష్ ,ప్రియాంక , రైతులు పాల్గొన్నారు.

# చిన్నారులను సంపూర్ణ నైపుణ్యాలతో తీర్చిదిద్దడంలో అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర

**: మంత్రి సీతక్క**

ప్రజా స్ఫూర్తి, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా: చిన్నారులను సంపూర్ణ నైపుణ్యాలతో తీర్చిదిద్దడంలో అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని మంత్రి సీతక్క అన్నారు. రెబ్బెన మండలం గోలేటి గ్రామంలోని అంగన్ వాడి కేంద్రం 4లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా విచ్చేసిన రాష్ట్ర మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావులు 'అమ్మ మాట - అంగన్ వాడి బాట' కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వేసవి సెలవుల అనంతరం అంగన్ వాడి కేంద్రాలు పునఃప్రారంభమైన సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలు అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు చేసి ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ అంగన్వాడి కేంద్రాల్లోనే పిల్లలను చేర్పించాలని సూచించారు.ప్రస్తుతం అంగన్వాడి కేంద్రాలను ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ఆధునిక సౌకర్యాలతో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే అన్ని అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రాథమిక విద్యను మరింత బలోపేతం చేస్తున్నామని, పిల్లలకు 'అమ్మ ముద్ద' పేరుతో అల్పాహారం అందించే పైలట్ ప్రాజెక్టుకు ఆదిలాబాద్ జిల్లాను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. అనంతరం ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు పిల్లలే నిజమైన ఆస్తి అని అన్నారు. చిన్ననాటి నుంచే పిల్లలను ప్లే స్కూళ్లు, అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించి మంచి అలవాట్లు నేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఎన్నడూ హైదరాబాద్ చూడని గిరిజనులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించడంతో పాటు అన్నప్రాసన కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు, ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేసి చిన్నారులను ఆశీర్వదించారు. మొదటగా జిల్లా కలెక్టర్ హరిత అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో, అంగన్వాడి టీచర్స్ తో మాట్లాడారు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, గోలేటి సర్పంచ్ అజ్మీరా బాబురావు, ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ ఇంచార్జి శ్యాం నాయక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కాంబ్లే అనిల్, మార్కెట్ కమిటీ ఇరుకుల్ల మంగ, తెలంగాణ రాష్ట్ర గిరిజన కార్పోరేషన్ చైర్మన్ తిరుపతి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వరూపారాణి, ప్రజాప్రతినిధులు, అధికారులు, అంగన్వాడి సిబ్బంది, తల్లిదండ్రులు , గ్రామస్థులు పెద్ద సంఖ్యలో అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# వీవోఏల రిలే దీక్షలకు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సంపూర్ణ మద్దతు



పాలేరు, ప్రజాస్ఫూర్తి: వీవోఏల రిలే నిరాహార దీక్షలకు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మందుల రాజేంద్రప్రసాద్ , మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా జరుగుతున్న మండల కేంద్రంలో జరుగుతున్న రీలే నిరాహార దీక్ష 11వ రోజును ఉద్దేశించి వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల బలోపేతం, మహిళా సాధికారత, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో వీవోఏలు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న వీవోఏల సేవలను ప్రభుత్వం గుర్తించాలని కోరారు.ప్రస్తుతం పెరుగుతున్న ధరలు, జీవన వ్యయాలను దృష్టిలో ఉంచుకొని వీవోఏలకు నెలకు రూ.26,000 గౌరవ వేతనం ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. వెంటనే వారి న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, చర్చలు జరిపి పరిష్కారం చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు వచ్చాయి పుల్లయ్య పోలపొంగ నాధయ్య, మన్నూరు సైదులు, కొమరయ్య , వివోఏ ల సంఘం నాయకులు జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల,మండల ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ళ ఉమా, పోలిశెట్టి అరుణ, మెట్టు స్వరూప రాణి, ఎం స్రవంతి,మేకల కృష్ణవేణి, బొడ్డు కుసుమ,గోపోజి ఉపేంద్ర, పోలూరి విజయలక్ష్మి,మండాది కళమ్మ , గుంటి ధనలక్ష్మి, సామినేని కరుణ, గద్దల జ్యోతి, విజయ, లలిత, శ్రావణి, స్రవంతి, జయ, కుమారి, మంజుల, ధరావత్ జయ తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ శాఖలో భారీ అవినీతి అధికారి

* **బాధితులు ప్రజావాణిలో ఆర్డీవోకు ఫిర్యాదు.**



హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి : రైతుల సాదా బైనామాల భూములకు పట్టాలు ఇప్పిస్తానని లావణి భూములకు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ చేయిస్తానని నమ్మించి రెవెన్యూ అధికారి రైతులు దగ్గర లక్షలు దండుకున్నాడని ఆరోపిస్తూ హుస్నాబాద్ ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ రామ్మూర్తికి ప్రజావాణిలో బాధితులు నీరుకొండ దేవయ్య బల్ల బాలరాజు సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలం గోపాలపూర్ గ్రామస్తులు సోమవారం ఫిర్యాదు చేశారు. సదరు అధికారి నీరుకొండ దేవయ్య నుంచి 18లక్షల 80 వేలు తీసుకున్నాడని,బల్ల బాలరాజు నుంచి నాలుగు లక్షల 80 వేల రూపాయలు తీసుకున్నాడని ఆరోపించారు. ఇంకా ఈ మండలంలో అనేకమంది బాధితుల నుండి లక్షల రూపాయలు ఆర్ ఐ రామా అఖిలేష్ వసూలు చేశాడని ఆరోపించారు. హుస్నాబాద్ ఆర్డిఓ కార్యాలయంలో పనిచేస్తున్న సూపరిడేంట్ రామ అఖిలేష్ అనే అధికారి ఇంతకుముందు సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలంలో ఆర్ఐగా పనిచేస్తుండేవాడు. అక్కడ రైతులతో మమేకమై భూ సమస్యలు పరిష్కరిస్తారంటూ సాదా బైనమాలను పరిష్కరించి పట్టాలు ఇప్పిస్తానని 2011 సంవత్సరం నుండి ఇప్పటివరకు సదరు అధికారి రైతుల దగ్గర లక్షల రూపాయలు దండుకొని బకాయిస్తున్నాడని ఆరోపించారు లావని పట్టా ఉన్న భూములను రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తానని నమ్మబలికాడని ఆర్డీవో కార్యాలయంలో విలేకరుల సమావేశం ఎదుట బాధితులు వేడుకున్నారు.సదరు రెవెన్యూ అధికారిని భూ సమస్యలపై తీసుకున్న డబ్బుల విషయం గురించి అడిగితే నాకేం తెలవదు అని మాట దాటేస్తున్నాడని ఆరోపించారు ఇప్పటికీ 15 సంవత్సరాలు గడుస్తున్నా మా సమస్యలకు పరిష్కారం లభించడం లేదని బాధితులు వాపోయారు.భూ సమస్యలు పరిష్కరిస్తానంటే మా భార్య పిల్లల పుస్తెలతాడు బంగారు కమ్మలు గొలుసులు అమ్మి సదరు అధికారికి నగదు ముట్ట చెప్పామని బోరున విలపించారు.ఈ అవినీతికి పాల్పడ్డ అధికారిని రెవెన్యూ నుంచి వెంటనే సస్పెండ్ చేయాలని అదేవిధంగా బాధితుల నుండి తీసుకున్న డబ్బులను వెంటనే రికవరీ చేసేలా కృషి చేయాలని కోరారు లేనిచో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మరియు బాధితులు ఇంటి ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని బాధితులు హెచ్చరించారు.

# స్వామినాథన్ కమిషన్ నివేదిక ఆధారంగా మద్దతు ధరలు నిర్ణయించాలి



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ దగ్గర నిరసన.మద్దతు ధర పత్రులను దగ్ధం చేశారు. ఎస్ కేయం జిల్లా కన్వీనర్ గుజ్జు దేవేందర్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గునిగంటి రాజన్న, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నల్లపు సుధాకర్ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరలు మొక్కజొన్నకు క్వింటాకు 10 రూపాయలు. పైసలు క్వింటాకు 12 రూపాయలు వరి ధాన్యం క్వింటాకు 72 రూపాయలు నామమాత్రం పెంపుదలకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపుమేరకు మహబూబాబాద్ లో ఎస్కేయం ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ కె ఎం జిల్లా కన్వీనర్ గుజ్జు దేవేందర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్న, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నల్లపు సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎరువులు పెట్రోల్ డీజిల్ ధరలు భారీగా పెంచి రైతులు వ్యవసాయపై పెను బారం వేసింది అని మరోవైపు రైతులపై పండించిన పంటకు మద్దతు ధర కు నష్టం చేస్తుంది అన్నారు యూరియా. డిఏపి మిగతా ఎరువులు ధరలు విపరీతంగా పెంచి రైతులకు వ్యవసాయ గిట్టుబాటు ధర కాకుండా చేయడం ద్వారా అమెరికా నుంచి వ్యవసాయ ఉత్పత్తులు దిగుమతికి చేస్తూ భారత రైతులకు బలిపీఠం ఎక్కిస్తున్నారు. స్వామినాథన్ కమిషన్ నివేదిక ఆధారంగా వ్యవసాయ ఉత్పత్తి మద్దతు ధరలు నిర్ణయం చేసి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎరువులు పెట్రోల్ డీజిల్ ధరలు నియంత్రణ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు అచ్చు, వీరా ఏకులు కిషన్, వీరన్న, తావూరియా, జమున, శాంతి, సునీత, నారాయణ, వెంకన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో గంజాయి రవాణా భగ్నం

**14 కిలోల గంజాయి స్వాధీనం, ముగ్గురు అరెస్ట్**



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా లోని బచ్చన్నపేట మండల కేంద్రంలో ఆర్టీసీ బస్సు ద్వారా అక్రమంగా గంజాయి ని తరలిస్తున్న ముఠాను పోలీసులు సోమ వారం పట్టుకున్నారు. విశ్వసనీయ స మాచారం మేరకు నిర్వహించిన తనిఖీ ల్లో ముగ్గురు నిందితులను అదుపులో కి తీసుకుని,వారి వద్ద నుంచి సుమారు 14 కిలోల గంజాయిని స్వాధీనం చేసు కున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయితో పాటు నిందితులను విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్‌కు తరలించిన ట్లు తెలిపారు. ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాల పై ప్రత్యేక నిఘా కొనసాగుతోంద ని, ఇటు వంటి నేరాలకు పాల్పడే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని పో లీసులు హెచ్చరించారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించినట్లు అయితే వెంటనే పోలీసులకు సమాచా రం అందించాలని సూచించారు.

# ప్రజల సమస్యలకు ప్రజావాణి వేదిక.. కలెక్టర్ కు 495 అర్జీలు



జనగామ, ప్రజాస్ఫూర్తి : ప్రజల సమస్య ల పరిష్కారానికి ప్రజావాణి వేదికగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ సందీప్ కు మార్ ఝా అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదన పు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షా లో మ్ తో కలిసి నిర్వహించిన ప్రజావాణి లో కలెక్టర్ ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదా రుల సమస్యలను స్వయంగా తెలుసు కున్న కలెక్టర్,ప్రతి దరఖాస్తుపై ఎండార్స్ మెంట్ చేసి సంబంధిత శాఖల అధికా రులకు పంపిస్తూ వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. నేటి ప్రజావాణిలో మొత్తం 495 దరఖాస్తు లు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్య క్రమం లో జెడ్పీ సీ.ఈ.ఓ రంగా రావు, పీడీ హౌసింగ్ మాత్రునాయక్, కలెక్టరేట్ పరిపాలన అధికారి రవికిరణ్ తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షునిగా కాసర్ల శ్రీనివాస్ రెడ్డి

* **నియామక పత్రం అందజేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లక్కారం గ్రామానికి చెందిన కాసర్ల శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షునిగా సోమవారం ఎన్నికయ్యారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు వారి చేతుల మీదుగా నియామకపు ఉత్తర్వులను అందజేశారు. కాసర్ల శ్రీనివాస్ రెడ్డి గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీటీసీగా పనిచేశారు. అదేవిధంగా శ్రీనివాస్ రెడ్డి సతీమణి మంజుల వరుసగా రెండో సారి కౌన్సిలర్ గా విజయకేతనం ఎగరవేశారు. ప్రస్తుతం 7వ వార్డు కౌన్సిలర్ గా కాసర్ల మంజుల కొనసాగుతున్నారు. మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఈ సందర్భంగా నూతన మున్సిపల్ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతోనే మున్సిపల్ అధ్యక్షునిగా ఎన్నికయ్యానన్నారు. పార్టీ అభ్యున్నతికి నిరంతరంగా కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# పచ్చదనమే భవిష్యత్‌కు భరోసా

* ప్రతి ఒక్కరూ మొక్క నాటి సంరక్షించాలి: మంత్రి శ్రీధర్ బాబు



కాటారం, ప్రజాస్ఫూర్తి: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి వ్యక్తి తప్పనిసరిగా మొక్కలు నాటాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం కాటారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కల నాటే కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, డీఎఫ్ఓ నవీన్ రెడ్డితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ప్రజలకు పండ్ల మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అడవుల విస్తీర్ణం తగ్గిపోవడం, చెట్ల నరికివేతల కారణంగా వాతావరణ మార్పులు తీవ్రతరం అవుతున్నాయని, ఓజోన్ పొరకు నష్టం వాటిల్లి భూతాపం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా మాత్రమే ప్రకృతి సమతుల్యతను కాపాడగలమన్నారు.ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని పెంచి పెద్ద చెట్టుగా తీర్చిదిద్దాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో హరిత వాతావరణం ఏర్పాటుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజాబాబు, అటవీశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం తరలింపును వేగవంతం చేయాలి



* జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా లో ధాన్యం కొనుగోళ్లు,రవాణా ప్రక్రియను మరింత వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు.సోమవారం లింగాల ఘణపురం మండలం లోని నెల్లుట్ల, నవాబుపేట, వడ్డిచర్ల గ్రామాల్లోని ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో నిర్వహిస్తున్న రిజిస్టర్లు, ట్రక్ షీట్లు, ఓపీఎంఎస్ నమోదులను పరిశీలించి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఎన్ని లారీలు, ట్రాక్టర్ల ద్వారా ధాన్యాన్ని ఏ మిల్లులకు తరలించారో, ట్రక్ షీట్లలో వివరాలు సక్రమంగా నమోదు చేశార అని ఆరా తీశారు. ప్రతి మిల్లుకు పంపిన వాహనాల వివరాలు, సమయాలు, ధాన్యం నిల్వలు, ఎంట్రీల నమోదును ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. కేంద్రాల్లో ధాన్యం నిల్వ కాకుండా రవాణా ప్రక్రియను వేగవంతం చేయాలని, ట్రక్కులు, డీసీఎంలు, ట్రాక్టర్లను సమర్థవంతంగా వినియోగించి లక్ష్యాలకు అనుగుణంగా తరలింపు పూర్తి చేయాలని ఆదేశించారు. కొను గోలు ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. అనంతరం రైతులతో మాట్లాడిన కలెక్టర్, రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియను నిరంతరం పర్యావేక్షిస్తూ వేగవంతమైన చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు.

# క్రీడలతో శారీరకదారుఢ్యం.. మానసిక ప్రశాంతత

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి




చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని యువజన కాంగ్రెస్ చౌటుప్పల్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం సోమవారం జరిగింది. ముఖ్యఅతిథిగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఫైనల్ లో గెలుపొందిన క్రికెట్ జట్టుకు బహుమతులను అందజేశారు. అనంతరం యువజన కాంగ్రెస్ నాయకులు రాజగోపాల్ రెడ్డి తో కేక్ కట్ చేయించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజు గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రాసేనా రెడ్డి, డీసీసీ కార్యదర్శి అర్థ వెంకట్ రెడ్డి, బోయ దేవేందర్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్, మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బనబోయిన రామకృష్ణ యాదవ్, కొండూరు ధర్మేందర్ గౌడ్, పర్నె శివారెడ్డి, కౌన్సిలర్ లు, సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇటు సమీక్షలు.. అటు క్షేత్ర పర్యటనలు.. రైతుల కోసం కలెక్టర్ నిరంతర కృషి



జనగామ, ప్రజాస్ఫూర్తి : రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోంది. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ప్రతి రోజూ సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ, మరోవైపు క్షేత్ర స్థాయిలో కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిస్థితులను పరిశీలిస్తూ రైతులకు అండగా నిలుస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లు, రవాణా, మిల్లులకు తరలింపు, చెల్లింపుల పురోగతిపై అధికారులతో నిత్యం సమీక్షలు నిర్వహిస్తున్న కలెక్టర్, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశిస్తున్నారు. అదే సమయంలో వివిధ మండలాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులతో నేరుగా మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోమ్ తో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ కొనుగోళ్ల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లా లో ఇప్పటివరకు 27,879 మంది రైతుల నుంచి 1,73,128.670 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు.అందులో 1,63,996.240 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటికే మిల్లులకు తరలించగా, 26,305 మంది రైతుల ఖాతాల్లో రూ.315 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. 1, 38,240.560 మెట్రిక్ టన్నుల ధాన్యం వివరాలను ఓపీఎంఎస్ లో నమోదు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ప్రస్తుతం 234 లారీలు, 66 డీసీఎంలు, 307 ట్రాక్టర్లు, 572 మంది హమాలీలు అందుబాటులో ఉన్నట్లు వివరించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వ కాకుండా వెంటవెంటనే మిల్లులు, గోదాములకు తరలించాలని అధికారులకు ఆదేశించారు. మిల్లుల వద్ద పెండింగ్ లో ఉన్న అన్‌లోడింగ్ పనులను వేగవంతం చేసి వాహనాలను తిరిగి కొనుగోలు కేంద్రాలకు పంపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాలకుర్తి, వెంకిర్యాల, బచ్చన్నపేట, కొడకండ్ల మండలాల్లోని పలు కొనుగోలు కేంద్రాలు ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలోరవాణా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ధాన్యం కొను గోలు, రవాణా, నిల్వ, లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియల్లోఎటువంటి జాప్యం లేకుండా అధికారులు సమన్వయంతో పని చేసి కొను గోలు లక్ష్యాలను నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో డీఆర్‌డీఓ భాస్కర్, మార్క్‌ఫెడ్ డీఎం చంద్రశేఖర్, డీఎంఓ రామ కృష్ణ, అదనపు డీఆర్‌డీఓ నూరుద్దీన్, పౌరసరఫరాల సంస్థ డీఎం హతిరామ్, డీసీఎస్‌ఓ సురేష్ రెడ్డి, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోనీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి


* -కలెక్టర్ స్నేహశబరీష్



మహబూబాబాద్, ప్రజా స్ఫూర్తి : మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అనిల్ కుమార్, అదనపు కలెక్టర్ (ఇంచార్జ్ స్థానిక సంస్థల) పురుషోత్తం పాల్గొని ప్రజల నుండి వినతులను స్వీకరించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ స్నేహ శబరీష్ స్వయంగా వినతులను స్వీకరించారు. వారి సమస్యలను ఓపికగా విని, తక్షణ పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అదనపు కలెక్టర్లు అనిల్ కుమార్, (ఇంచార్జ్) పురుషోత్తం పర్యవేక్షణలో, ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను వర్గీకరించి, వాటిని పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ప్రజా సమస్యలను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటుందని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, పారదర్శకమైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. జూన్ 02న జరుపు తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని, వచ్చిన అతిథులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున మంచినీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూ సమస్యలు,పింఛన్లు, డబుల్ బెడ్రూం ఇళ్లు, రేషన్ కార్డులు, వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన వినతులు ఎక్కువగా నమోదయ్యాయి.మొత్తం ( 142 ) దరఖాస్తులు వచ్చాయి. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గిరిజన సమైక్యలో జరిగిన అవినీతిపై, నిధుల రికవరీ కోసం గిరిజన సంఘం సభ్యులు ఫిర్యాదు చేశారు.మరిపెడ మండలం, వెంకటాపురం గ్రామానికి చెందిన వెంకన్న, పాకాల చెరువు వేలంపాట నిధుల అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. బగ్గంపాడు గ్రామానికి చెందిన వ్యక్తి తన ఇంటి ముందున్న విద్యుత్ స్తంభం వల్ల ఇబ్బందులు పడుతున్నామని, దానిని తొలగించాలని విన్నవించారు. ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, జడ్పీ సీఈవో (హౌసింగ్ పీడీ) పురుషోత్తం, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, అన్ని విభాగాల అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, డివిజన్ కార్యాలయాలలో డివిజన్ స్థాయి అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# నిరుపేదల ఇంటి కల సాకారం చేయడమే లక్ష్యం

* ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసిన మంత్రి శ్రీధర్‌బాబు



కాటారం, ప్రజాస్ఫూర్తి : నిరుపేద కుటుంబాల సొంతింటి కలను నెరవేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుడిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం కాటారం మండల కేంద్రంలోని బీఎల్ఎన్ గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కాటారం, మల్హార్, మహాదేవపూర్, మహాముత్తారం మండలాలకు చెందిన రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరుగుతోందని, దళారులను నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. మంజూరు పొందిన వారు 45 రోజుల్లోగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. రైతులకు అవసరమైన మేర ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, మహిళా సంఘాలకు ఏడాదిలో రూ.20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందించినట్లు పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను 360 డిగ్రీల ఏఐ సాంకేతికతతో నిర్వహిస్తున్నామని తెలిపారు. నిర్మాణ పురోగతిని బట్టి మూడు విడతల్లో నిధులు విడుదల చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పీడీ లోకిలాల్, ఆర్డీవో రవీందర్, ఐతా ప్రకాశ్‌రెడ్డి, దండు రమేష్, రాజబాబు, తిరుమల సమ్మయ్య, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పేద ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం పనిచేస్తాను

* ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులుగా బెలిదె శ్రీనివాసులు

ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా తనను గెలిపించిన ఆర్యవైశ్యులకు బెలిదె శ్రీనివాసులు ధన్యవాదాలు తెలియజేశారు. పేద ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం పనిచేస్తానని అన్నారు. సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష పదవికి ఎన్నికలు అత్యంత ఉత్కంఠ భరితంగా జరిగాయి.. పట్టణ ప్రజలు తీవ్రమైన ఎండను సైతం లెక్కచేయకుండా పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటింగ్ లో పాల్గొన్నారు. 2115 మంది ఓట్లను వేయడం జరిగింది... కౌంటింగ్ చాలా ఉత్కంఠ భరితంగా జరిగింది. ఫలితాల కోసం ఆర్యవైశ్య నాయకులు అభిమానులు ఎంతో ఓపిగ్గా ఎదురు చూడటం జరిగింది.. ఆదివారం రాత్రి 11:30 వరకు ఓట్ల లెక్కింపు జరిగింది. బెలిదె శ్రీనివాసులు కు 928 ఓట్లు రాగా, కలకోట లక్ష్మయ్య కు 871 ఓట్లు వచ్చాయి. బెలిదె శ్రీనివాసులు సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా 57 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఎన్నికల అధికారి గుండా రమేష్ దృవీకరణ పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు రాచకొండ శ్రీనివాస్ , ఈగ దయాకర్ గుప్త, బిక్కుమళ్ల కృష్ణ,మిట్టపల్లి రమేష్ , ఉప్పల శ్రవణ్, సుమన్ వెంకన్న, సోమ ప్రవీణ్ కుమార్, బజ్జూరి శ్రీనివాస్, బొల్లం సురేష్ తదితరులు పాల్గొన్నారు. బెలిదె శ్రీనివాసులు కు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహిళలకు పుట్టింటి పట్టుచీరలు ఇందిరమ్మ చీరలు

* నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి




నల్లగొండ, ప్రజాస్ఫూర్తి : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టింటి పట్టుచీరలు లాగా మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నారని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం చర్లపల్లిలోని 15వ డివిజన్ హైస్కూల్ వద్ద, 16వ డివిజన్ బీసీ కాలనీలో స్థానిక కార్పొరేటర్లతో కలిసి ఇందిరమ్మ మహిళా శక్తి కింద మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్దపీట వేసిందని అన్నారు. మహిళా సంఘాల ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలను అందజేస్తుందని తెలిపారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని అన్ని డివిజన్లో అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెరిక స్వాతి, వినాయక రాజు, దొడ్డి రమేష్,వార్డు అధికారులు, ఆర్ పి లు, కందుల ఎల్లేష్,శంకరప్ప, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన జెడ్పీ సీఈవో శోభారాణి



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి : యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఎల్లంబావి గ్రామంలో ఏలే మహేశ్వరీ ఉపేందర్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి జెడ్పీ సీఈవో శోభారాణి సోమవారం హాజరయ్యారు. గృహప్రవేశం చేస్తున్న ఏలే మహేశ్వరీ ఉపేందర్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. చీర, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా బోయ దేవేందర్



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన బోయ దేవేందర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బీర్ల ఐలయ్య చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు బోయ దేవేందర్ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బీర్ల ఐలయ్య, ఆడెం సంజీవరెడ్డి, పబ్బు రాజు గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ తాడూరి వెంకటరెడ్డి లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగ నియామకాల పై విచారణ జరపాలి

* కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: మెదక్ జిల్లాల్లో వైద్య ఆరోగ్య శాఖలో 2026 సంవత్సరంలో ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా జరిపిన కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకాల పై సమగ్ర విచారణ జరపాలనీ సి.పి. ఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.ఆడవయ్య డిమాండ్ చేసారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన ధర్నా ను ఉద్దేశించి ఆడివయ్య మాట్లాడుతూ జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖలో జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ లేకుండానే కాంటాక్ట్ ఔట్ సోర్సింగ్ నియామకాలు చేయడాన్ని తీవ్రంగా విమర్శించారు. మెదక్ పట్టణం డబుల్ బెడ్ రూమ్స్ పరిధిలోని బస్తీ దవాఖానలో,జిల్లా జనరల్ ఆసుపత్రి పరిధిలోని డయాలసిస్ సెంటర్ లో, ల్యాబ్ టెక్నీషియన్స్ ఇతర అనేక విభాగాల్లో ఎలాంటి నోటిఫికేషన్ లేకుండానే నియామకాలు చేశారని విమర్శించారు. ఈ అక్రమ నియామకాల్లో జిల్లా స్థాయి అధికారుల ఉన్నట్లు ప్రచారం ఉందని అన్నారు.ఈ అక్రమ నియామకాల వల్ల ప్రజా దానం దుర్వినియోగం కావడమే కాకుండా, నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు.జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని ఈ అక్రమ నియామకాల పై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేసారు.ధర్నా అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ మంచు నగేష్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సి.పి. ఎం మెదక్ జిల్లా కార్యదర్శి కె.నర్సమ్మ,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ.మల్లేశం, కె.మల్లేశం,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.పద్మ, పార్టీ కార్యకర్తలు, లచ్చా గౌడ్, దుర్గా, కవిత, యాదగిరి , మెదక్ జిల్లా ఇంచార్జ్ పీ. చంద్రశేఖర్, మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ బట్టి అజయ్, జెండా పండుగ నియోజకవర్గ ఇంచార్జ్ రమేష్ గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ గణేష్, టౌన్ టీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కేవల్ నందకిషోర్, స్టూడెంట్ వింగ్ మెదక్ జిల్లా అధ్యక్షులు జునేద్, పిల్లికోటల రమేష్ తదితర జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

- అనాధాశ్రమంలో అన్నదానం



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని అమ్మానాన్న అనాధాశ్రమంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ పుణ్య లింగేశ్వర స్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అమ్మానాన్న అనాధాశ్రమంలో కేక్ కట్ చేశారు. 600మంది అనాధలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనసారా కోరుకున్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్, జిల్లా మత్స్య శాఖ అధ్యక్షుడు పాశం సంజయ్ బాబు, మండల పార్టీ అధ్యక్షుడు బోయ దేవేందర్, సుర్వి నరసింహ గౌడ్, కౌన్సిలర్లు, సర్పంచ్ లు, జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో టీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ




ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలో హెడ్ పోస్ట్ ఆఫీస్ ఎదురుగా టీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అంతకుముందు మెదక్ పట్టణంలోని వెల్కమ్ బోర్డు నుండి వివిధ కాలనీలలో భారీ సంఖ్యలో ఆటో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి బట్టి అజయ్ మాట్లాడుతూ రాబోయే కాలంలో కవితమ్మనే సీఎం అవుతారని తెలంగాణకు మంచి రోజులు రాబోతున్నాయి అన్నారు. ఉచిత విద్య, వైద్యం, ఉద్యోగం అందించడమే మా టిఆర్ఎస్ పార్టీ లక్ష్యం అన్నారు.జిల్లా కేంద్రంలో మొదలైన జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు గల్లీ వరకు కొనసాగుతాయి అన్నారు. కవితమ్మను ముఖ్యమంత్రి చేయడమే తమ లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు నరేంద్ర యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు.

## చౌటుప్పల్ ఘనంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

* పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి లక్ష్మీ దంపతులు చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయానికి వచ్చారు. చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ఎమ్మెల్యే దంపతులకు ఘన స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, కౌన్సిలర్లు, నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని చౌటుప్పల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు దుస్తులను పంపిణీ చేశారు. అదేవిధంగా కౌన్సిలర్లు, పలువురు నాయకులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి నోట్ పుస్తకాలు పెన్నులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సూచన మేరకు నోటు పుస్తకాలు, పెన్నులు అందజేత



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన జన్మదిన వేడుకల సందర్భంగా శాలువాలు, పూలమాలలు తీసుకురావొద్దని, నిరుపేద విద్యార్థులకు ఉపయోగపడేలా నోట్ పుస్తకాలు, పెన్నులు తీసుకురావాలని నాయకులు, పనులకు సూచనలు చేశారు. ఎమ్మెల్యే సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు చెరుకు లింగస్వామి గౌడ్, బొబ్బిళ్ళ రాజేందర్ లు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి సోమవారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలక్ష్మీ దంపతులకు నోట్ పుస్తకాలు, పెన్నులు అందజేశారు.

## మహిళా ఉద్యోగి ఫోటోల దుర్వినియోగం.. ప్రభుత్వ ఉద్యోగి అరెస్ట్

* సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు.. నిందితుడికి రిమాండ్



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా కేంద్రం లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగి ఫోటోలను ఆమె అనుమతి లేకుండా సోషల్ మీడియాలో పోస్టు చేసి వేధింపు లకు పాల్పడిన ఘటనలో ఓ ప్రభుత్వ ఉద్యోగిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జిల్లా వ్యవసాయ శాఖ (డీఏఓ) కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న మహిళా ఉద్యోగి ఫోటోలను అదే కార్యాలయంలో వ్యవసాయ అధికారిగా (ఏఓ) విధులు నిర్వహిస్తున్న విజయ్ రెడ్డి రహస్యంగా సేకరించి, సోషల్ మీడియాలో నకిలీ ఖాతా ద్వారా అసభ్యకర వ్యాఖ్యలతో పోస్టు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. పోస్టుల కింద అవమానకర వ్యాఖ్యలు చేస్తూ బాధితురాలి గౌరవానికి భంగం కలిగించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనతో బాధితురాలు తీవ్ర మానసిక వేదనకు గురికావడం తో పాటు, ఆమె వ్యక్తిగత గోప్య త, గౌరవానికి భంగం కలిగిందని పేర్కొంటూ పోలీసులను ఆశ్రయించింది. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన సీఐ సత్య నారాయణ రెడ్డి దర్యాప్తు చేపట్టా రు.విచారణలో భాగంగా సేకరించిన డిజిటల్ ఆధారాలు, సోషల్ మీడియా పోస్టులు, ఇతర సాక్ష్యాలను పరిశీలించిన అనం తరం నిందితుడు విజయ్ రెడ్డిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపర్చగా, న్యాయస్థానం రిమాండ్ విధించినట్లు పోలీసు లు తెలిపారు. మహిళల పై కార్యాలయాల్లో జరిగే వేధింపు లను నిరోధించేందుకు అమలు లో ఉన్న మహిళల గౌరవం, భద్రత, వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించే చర్యలు శిక్షా ర్హమైన నేరాలని పోలీసులు పేర్కొన్నారు. మహిళల పట్ల వేధింపులు, సోషల్ మీడియా దుర్వినియోగం, వ్యక్తిగత ఫోటో ల అక్రమ వినియోగం వంటి ఘటనలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## యువత ఉద్యోగ అవకాశాల కోసం సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ అవసరం

* ఎంపీ, చామల ఎమ్మెల్యే, కుంభం కలెక్టర్ అనురాగ్ జయంతి



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలంటే సాంకేతిక నైపుణ్యాలు , కమ్యూనికేషన్ స్కిల్స్ , వృత్తి పరమైన శిక్షణ ఎంతో అవసరమని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం (టీం సొసైటీ) మరియు మ్యాజిక్ బస్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని డిగ్రీ ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణా తరగతులు భువనగిరి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వేదికగా, టీం సొసైటీ ఫండ్స్ నిధులతో 12 రోజులపాటు నిర్వహించే ఈ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ మరియు ఇంటర్వ్యూ స్కిల్స్ శిక్షణా శిబిరాన్ని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకుంటేనే యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, చాట్ జి.పి.టి పాత్ర ఎంతో కీలకమైనదని, ఇటువంటి అత్యాధునిక సాంకేతికతపై జిల్లా యువతకు ఉచితంగా శిక్షణ అందించడం అభినందనీయమని కొనియాడారు. భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం నిరుద్యోగ యువకులను దృష్టిలో పెట్టుకొని వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశం పొందేందుకు శిక్షణ తరగతులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించడం, స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడం, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించడం ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో యువత కూడా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకొని స్వయం ఉపాధి మరియు ఉద్యోగ అవకాశాలను పొందెందుకు ఈ కేంద్రం దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి , జిల్లా ఉపాధి కల్పనాధికారి సాహితి, ఆర్డీవో కృష్ణారెడ్డి, విద్యార్థులు మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సినిమాల్లో దేశభక్తి చూపించడం కాదు నిజజీవితంలో చూపించాలి

* రాష్ట్ర బీసీ రవాణా సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి : పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పిన తరువాతనే నవ నిర్మాణ సభ పెట్టుకోవాలని రాష్ట్ర బీసీ రవాణా సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మీద విషం కక్కి తెలంగాణ ప్రజల చూపు పడితే కోనసీమ కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని చెప్పిన పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అస్థిత్వం,ఆత్మగౌరవం దెబ్బతీసేలా మాట్లాడిన పవన్ కళ్యాణ్ బీజేపీ ఎజెండా మోస్తున్నారన్నారు. తెలంగాణ ఏర్పడితే 11 రోజులు అన్నం మానేసినా అని బహిరంగంగా చెప్పిన వ్యక్తి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొంటే మాకు అభ్యంతరం లేదు కానీ ఇక్కడ నవ నిర్మాణ సభ పెడితే తీవ్ర ఆక్షేపిస్తున్నాం అని మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. కన్న తల్లికి గాజులు కొనలేని వాడు పినతల్లి కి ఒడ్డాణం చేస్తారని సమేత ఉంది.. కుట్ల రాయి తీయలేని వాడు. ఎట్లా రాయి తీస్తాడా..రేపు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం దీనిని ప్రతి తెలంగాణ బిడ్డ వేడుకల పండగల జరుపుకుంటామన్నారు. తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ,పోరాట యోధులను గుర్తించాలని ప్రభుత్వం కమిటీ వేసి ముందుకు పోతుంది.వారిని గుర్తించి గౌరవించాలని ప్రభుత్వం కార్యక్రమం చేస్తుందన్నారు.తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన ఆయన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు ఇక్కడే ఎందుకు సభ పెడుతున్నారన్నారు.

## అటవీ శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు




ప్రజాస్ఫూర్తి , జన్నారం : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సోమవారం రోజున అటవీశాఖ ఇందన్పల్లి రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో వాలీ బాల్ టైగర్ కప్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ అటవీ గ్రామాల్లోని యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా,చెడు మార్గాల్లోకి వెళ్ళ కుండా సన్మార్గంలో నడవడానికి యువత కు ఇలాంటి క్రీడలు తోడ్పతాయని తెలిపారు. అటవీ రక్షణ, వన్యప్రాణుల రక్షణలో యువత సహకారం ఉండాలి అని అడవులు మంచిగా ఉన్నప్పుడే మన పర్యావరణం మంచిగా ఉంటుంది అని తెలిపారు,ఈ వాలీబాల్ టోర్నీలో కలమడుగు, ఇందన్ పల్లి,కామన్ పల్లి,కవ్వాల్ పలు గ్రామాలకు చెందిన టీం లు పాల్గొన్నాయ్. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ ఇంధన్ పల్లి రేంజ్ అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల కదలికలు ఉంటాయి కనుక స్పీడ్ లిమిట్ ఉన్నందున నెమ్మదిగా వెళ్ళాలి అని ఇంధన్ పల్లి రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ కోరారు.

## నేడు జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల కు ఏర్పాట్ల పూర్తి

* జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : కలెక్టరేట్ కార్యాలయంలోని ఆవరణలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పనులను జిల్లా కలెక్టర్, అనురాగ్ జయంతి అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలసి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్... వేడుకలు నిర్వహించే ప్రాంగణం, జెండా ఆవిష్కరణ స్థలం, పోలీస్ పరేడ్ గ్రౌండ్ ఏర్పాట్లు, విద్యుత్, పారిశుధ్య సౌకర్యాలు, మీడియా పాయింట్,తదితర అంశాలను పరిశీలించారు. కలెక్టర్ అధికారులకు సూచనలు సలహాలు చేశారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అంజిరెడ్డి , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్టల్ల క్షేత్ర స్థాయి తనిఖీ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలి

* కలెక్టర్ అనురాగ్ జయంతి



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : ప్రభుత్వ హాస్టల్ల క్షేత్రస్థాయి తనిఖీ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ హాస్టల్లను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి, అక్కడ ఉన్న సౌకర్యాలు, మౌలిక వసతులు, మరమ్మతుల అవసరాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, ఫర్నిచర్ తదితర వివరాలను ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత స్పెషల్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మండల స్పెషల్ అధికారులకు ఆన్‌లైన్ యాప్ వినియోగంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. హాస్టల్లలో విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, నమోదు చేసిన వివరాల ఆధారంగా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అధికారులు నిర్దేశిత గడువులోగా సమాచారాన్ని నమోదు చేయాలని సూచించారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

*** జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



భువనగిరి , ప్రజాస్ఫూర్తి : ప్రజావాణిలో వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలిసి, వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 89 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో రెవిన్యూ శాఖ 46, జిల్లా గ్రామీణాభివృద్ది 8, డివిజనల్ పంచాయతీ 5, మున్సిపాలిటీ 4, పిడి హౌసింగ్ 3, సివిల్ సప్లై 2, మైనింగ్ 2, సర్వే ల్యాండ్ 2, జిల్లా పరిషత్ 2, ఇరిగేషన్ 2, ఎలక్ట్రిసిటీ, ఎక్సైజ్, పశుసంవర్ధక, యస్ సి కార్పొరేషన్, శిశు సంక్షేమ, బీసీ వెల్ఫేర్, ఎంప్లాయిమెంట్, మత్స్య, చేనేత, అగ్రికల్చర్, విద్య, లీగల్ సెల్ శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విధి విధానాలు లేకుండ జీతాల కోత విధించ వద్దు

*** ఆర్ యు పిపిటి సూర్యాపేట**



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:ఎలాంటి విధి విధానాలు లేకుండ ఆర్థిక శాఖ అధికారులు ఇహెచ్ ఎస్ పేరిట బేసిక్ పే నుండి 1.5శాతం మే నెల జీతం నుండి కోత విధించడం అన్యాయం అని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గుంటి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కొంపల్లి శ్రీనివాస రావు ప్రభుత్వ చర్యను ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులు ఇంతవరకు కుటుంబ సభ్యుల వివరాలను హెల్త్ స్కీమ్ లో చేర్చలేదని, ఇంత వరకు ఆసుపత్రుల జాబిత కాని, వారి అంగీకారం తీసుకోకుండ తొందరపడి జీతాల కోత విధించడం ఎంత వరకు సమంజసం అన్నారు. ఇప్పటికైన ఎంత మంది ఉపాధ్యాయులు హెల్త్ స్కీం లో ఉంటారు అనేది అభిప్రాయం తెలుసుకునే ఆలోచన ప్రభుత్వం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి జానీపాష,రాష్ట్ర బాధ్యులు, రాంకుమార్ రెడ్డి, సుభాషిణి, శ్రీనివాస్, మాధవి, నివేదిత తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో కిన్నెరసాని గిరిజన గురుకుల ప్రతిభా కళాశాల విద్యార్థుల ప్రతిభ



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో పాల్వంచలోని కిన్నెరసాని గిరిజన గురుకుల ప్రతిభా కళాశాలకు చెందిన గిరిజన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. కళాశాల విద్యార్థి డి. సిద్ధు గిరిజన విభాగంలో 475వ ర్యాంకు, జి. రోహిత్ 1380వ ర్యాంకులతో కళాశాల నుంచి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ గొగ్గెల రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల పట్టుదల, అధ్యాపకుల కృషి వల్లనే అత్యుత్తమ ఫలితాలు సాధ్యమయ్యాయని అన్నారు. విజేతలను గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి, ప్రాంతీయ సమన్వయకర్త అరుణ కుమారి అభినందించారు.

# సమస్యల పరిష్కారంలో సమన్వయంతో పనిచేయాలి

**: జిల్లా కలెక్టర్ అంకిత్**



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం : ప్రజల సమస్యల పరిష్కారంలో శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని, ప్రతి వినతిపత్రాన్ని బాధ్యతాయుతంగా పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. వెంటనే పరిష్కరించగల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, మిగిలిన సమస్యలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ఐడీఓసీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, డిఆర్ఓ పద్మావతితో కలసి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించి సమగ్రంగా పరిశీలించారు. జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ వ్యక్తిగత, సామూహిక సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ యాదిలో జగద్గిరిగుట్ట!




**గజ్జె కట్టి.. గళం విప్పి....:**
**మేధావులు-నాయకులు ఒక్కటై...:**
**జేఏసి ఆధ్వర్యంలో....:**
**కేసులకు బెదరక-లాఠీలకు చెదరక..:**
**సకల జనుల కదిలి వచ్చి...::**
**స్ఫూర్తిదాయకం నాటి పోరాటం...:**

ప్రజాస్ఫూర్తి, కుత్బుల్లాపూర్ : జగద్గిరిగుట్ట........ ఇది ప్రజా ఉద్యమాల అడ్డా ..... సామాజిక వివక్ష పై జంగ్ సైరనై లేచింది.పాలక వర్గాలను కదిలించే ఎర్ర జెండగా ఎగిరింది. సబ్బండవర్గాలను కూడగట్టే దండోరా అయి మోగింది.అనేక సామాజిక, సాంస్కృతిక ఉద్యమాల నిర్మాణంలో కీలక భూమిక పోషించింది ఈ ప్రాంతం.పేద, మధ్య తరగతి ప్రజలు అధిక సంఖ్యలో వుండే జగద్గిరిగుట్ట సామాజిక సాంస్కృతిక చైతన్యంతో ఎన్నో ఉద్యమాలకు కేంద్ర బిందువై నిలిచింది. నిప్పుల దారిలో హక్కుల పిడికిలి ఎత్తినట్టుగా ఆ ఉద్యమాల బాటలో ప్రజల నుండే నాయకులు పుట్టారు.తెలంగాణ జిల్లాల నుండి సామాన్యులుగా బతుకుదెరువు కోసం ఈ ప్రాంతంలో అడుగుపెట్టిన ఎందరినో ప్రజా నాయకులుగా తీర్చిదిద్దిన పోరుగడ్డ జగద్గిరిగుట్ట.ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర సాధనకై సాగిన ఉద్యమంలో కుల, మతాలకు, పార్టీలకు, సంఘాలకు అతీతంగా చిన్నా, పెద్దా అందరూ ఒక్కటై జగద్గిరిగుట్ట జేఏసీగా చేసిన తెలంగాణ ఉద్యమం చరిత్ర పుటల్లో నిలిచిందని చెప్పవచ్చు..... నేడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాటి ఉద్యమ జ్ఞాపకాలను ఈ ప్రాంత ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు .తమతోపాటు తెలంగాణ ఉద్యమంలో పాల్గొని అమరులైన నాయకులను ,ప్రజా కళాకారులను యాది చేసుకుంటూ వారికి కన్నీటి నివాళి అర్పిస్తున్నారు.

**కేసులకు బెదరక-లాఠీలకు చెదరక..**

కత్తులు దూసుకు పోయినా ,నెత్తుటి ఏరులు పారినా మేము ఎత్తిన జెండా దించము అన్నట్టుగా సాగింది జగద్గిరిగుట్టలో తెలంగాణ ఉద్యమం.మేధావులు,కవులు,కళాకారులు,నాయకులు,ప్రజలు ప్రజా ప్రతినిధులు,విద్యార్థి సంఘాల నాయకులు ఇలా సకల జనులు ఈ ప్రాంతంలో ఒక్కటై నినదించి కొట్లాడారు. కేసులకు బెదరక లాఠీలకు చెదరక ఉక్కు సంకల్పతో ఈ ప్రాంత నాయకులు చేసిన తెలంగాణ ఉద్యమం చుట్టపక్కన ప్రాంతాల ప్రజలకు స్ఫూర్తిగా నిలిచింది.బస్ స్టాప్ సమీపంలో నేడు తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్ఠించిన చోట టెంట్ వేసి నిరవధిక నిరాహార దీక్షలు, ధర్నాలు,రాస్తారోకోలు చేపట్టారు.రాష్ట్ర సాధనలో ఈ ప్రాంతంలో వున్న సబ్బండ వర్గాలు చేయిచేయి కలిపి ఒక్కటై నాడు ఎలా పనిచేసారో రాష్ట్ర అవతరణ అనంతరం నాయకులు సిద్ధాంత విబేధాలను, పార్టీ బేదాలను మరచి ఈ ప్రాంత అభివృద్ధికై ఒకే మాటఒకే బాటగా వుంటున్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ ప్రజలకు అందించే ఆరోగ్య సేవలు భేష్

*** మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, సౌజన్యంతో మెడిసిటీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మేడ్చల్ వారి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత ఆరోగ్య శిబిరము నిర్వహించారు.మేడ్చల్ మెడిసిటీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి అవసమైన వారికి ఉచిత మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్రా రంభించారు.జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ అదనపు కలెక్టర్ నగేష్ వైద్య పరీక్షలు నిర్వహించుకుని ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదలందరికి సంపూర్ణ ఆరోగ్యం అందించే దిశగా రెడ్ క్రాస్ సొసైటీ ముందుకు వచ్చిందని, వైద్య శిబిరం ఏర్పాటు చేసి జిల్లా అధికారులతో పాటు ప్రజలకు అన్ని పరీక్షలు నిర్వహించుకున్నారని, అలాగే ఉచితంగా మందులు అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. శ్రీరాం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి టి. సుభాష్ చంద్రబోస్, కోశాధికారి డి.జి శ్రీనివాస్ శర్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్. శ్రీనివాస్ రావు, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు దేమే యాదగిరి,ఎస్సై సత్యనారాయణ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# 18 కిలోల గంజాయిని పట్టించిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్ కండక్టర్‌కు నగదు ప్రోత్సాహం



స్వాధీనం చేసుకున్న గంజాయి



కూకట్ పల్లి , ప్రజాస్ఫూర్తి : . హైదరాబాద్‌లోని మియాపూర్ మెట్రో స్టేషన్ సమీపంలో ఆరుగురు వ్యక్తులు ఔరంగాబాద్‌కు వెళ్తున్నట్లు చెబుతూ మే 30న రాత్రి సుమారు 8:00 గంటల సమయంలో షిర్డీకి వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో ఒక లగేజీ బ్యాగ్‌ను ఎక్కించేందుకు ప్రయత్నించారు.అయితే ఆ బ్యాగ్‌పై అనుమానం వచ్చిన బస్సు కండక్టర్ శ్రీకాంత్ అందులో ఉన్న వస్తువుల గురించి వారిని ప్రశ్నించగా, వారు సరైన సమాధానం చెప్పకుండా అక్కడి నుంచి పరారయ్యారు. దీంతో అప్రమత్తమైన శ్రీకాంత్ వెంటనే ఆ లగేజీ బ్యాగ్‌ను మియాపూర్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి బ్యాగ్‌ను పరిశీలించగా అందులో సుమారు 18 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న గంజాయి మార్కెట్ విలువ సుమారు రూ.20 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. ఈ ఘటనపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గంజాయిని రవాణా చేస్తున్న పరారీలో ఉన్న ఆరుగురు వ్యక్తులను గుర్తించి పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.సమాజ భద్రత పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించి భారీ మొత్తంలో గంజాయి పట్టుబడేందుకు సహకరించిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్ కండక్టర్ శ్రీకాంత్ను కుకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ శాలువాతో సత్కరించి నగదు ప్రోత్సాహకాన్ని అందజేసి అభినందించారు. ప్రజలు కూడా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆమె సూచించారు.

# బదిలీపై వెళ్తున్న ఏఈఓ కు సన్మానం




ప్రజాస్ఫూర్తి , జన్నారం : జన్నారం మండలంలోని కవ్వాల్ క్లస్టర్ లో గత తొమ్మిది సంవత్సరాలుగా పనిచేసి సింగరాయపేట క్లస్టర్ కు బదిలీపై వెళ్తున్న వ్యవసాయ విస్తరణ అధికారి అక్రముల్లా ఖాన్ ను దేవుని గూడా గ్రామ రెడ్డి సంఘం, బీసీ సంఘం మరియు గ్రామపంచాయతీ సర్పంచ్ రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బదిలీపై వెళ్తున్న ఏఈఓ అక్రముల్లా ఖాన్ వ్యవసాయ శాఖ ప్రతీ కార్యక్రమానికి రైతులకు చేరవేయడంలో, పంట మార్పిడి, ఆయిల్ ఫామ్ సాగులో రైతులను ప్రోత్సహించి, రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారని అన్నారు. రైతులకు నిరంతరం అందుబాటులో ఉండే ఏఈఓ బదిలీపై వెళ్తుండడం చాలా బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవుని గూడ, లోతొర్రే గ్రామ సర్పంచులు రామటెంకి రాజేష్, బోడ శంకర్ రెడ్డి సంక్షేమ సంఘం, బీసీ సంక్షేమ సంఘాల అధ్యక్షులు ,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బచ్చన్నపేటలో భారీగా గంజాయి పట్టివేత

*** మహారాష్ట్రానికి తరలిస్తుండగా స్మగ్లర్ అరెస్ట్.. 14 కిలోల గంజాయి స్వాధీనం**



జనగామ,ప్రజాస్ఫూర్తి : జిల్లా లో మాదకద్రవ్యాల అక్రమ రవాణా పై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు.ఈ క్రమంలో బచ్చన్నపేట మండల కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో భారీగా గంజాయి పట్టుబడింది. పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఆర్టీసీ బస్సులో గంజాయిని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని,అతని వద్ద నుంచి 14 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకు న్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రానికి చెందిన ఓ స్మగ్లర్ ఒడిశా ప్రాంతం నుంచి గంజాయి ని సేకరించి గుజరాత్ వైపు తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. బచ్చన్నపేట బస్టాండ్ పరిసరాల్లో అనుమానాస్పదంగా సంచరిస్తుండగా పోలీసులు తనిఖీలు నిర్వహించి నిందితుడిని పట్టుకున్నారు. స్వా ధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.8 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. నిందితుడిపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. పరారీలో ఉన్న ఇతర నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని వెల్ల డించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాల పై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ఇటు వంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇండ్లు పేదలకు వరం ఎమ్మెల్యే కుంభం

*** ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన చేగూరి మల్లేశం**



భువనగిరి ప్రజాస్ఫూర్తి : ఇందిరమ్మ ఇండ్లు ప్రతి పేద కుటుంబానికి వరం లాంటిదని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నీ ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేగూరి మల్లేశం గ్రామస్తులతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఏ పథకం చేపట్టినా టేకులసోమారం గ్రామానికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మెల్యేను కోరారు. ఇందిరమ్మ ఇండ్లు గ్రామానికి ఎక్కువ సంఖ్యలో కేటాయించి ఇండ్లు లేని పేదల చిరకాల కోరిక తీర్చాలని కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి రెండవ విడతలో గ్రామానికి సరిపడ ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తానని హామీ ఇచ్చాడు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో గ్రామశాఖ అధ్యక్షులు నారగోని పాండు, వార్డు సభ్యులు రత్నమ్మ, యాదయ్య, మల్లేష్, నాయకులు బాలరాజు, అంజి, పరమేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శివయ్యకు వెండి నామాలు కండ్లు బహూకరణ



ప్రజాస్ఫూర్తి , షాద్నగర్ : షాద్ నగర్ పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో పరమశివునికి నామాలు కండ్లు పట్టడానికి చెందిన కల్వయాదగిష్ దంపతులు, వారి కుటుంబ సభ్యులు కలిసి శివునికి నామాలు కళ్ళ అందజేసినట్లు సోమవారం తెలిపారు. అనంతరం స్వామివారికి అభిషేకము ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మల్లిపెద్ది శ్రీనివాసులు మాట్లాడుతూ... వాసవి మాత దేవాలయంలో దాతలు ముందుకొచ్చి మరెన్నో స్వామి వారికి కావాల్సిన వస్తువులను అందించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, పోల శశిధర్, యంసాని శ్రీనివాసులు, కల్వ యాదగిరి, కల్వ మురళి, నర్సిని వెంకటేష్, దేవరశెట్టి సంగమేష్ బండారు వజ్రం, గుబ్బ శ్రీనివాసులు, కల్వ భాగ్యలక్ష్మి, సరాపు అనంతలక్ష్మి, భృగుమల్ల చంద్రిక, ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల లో ఎస్ ఆర్ కాలేజ్ నల్గొండ బ్రాంచ్ జయ కేతనం..



ప్రజా స్ఫూర్తి , నల్గొండ: జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి ఐఐటీ రూర్కీ ఫలితాలను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ ఫలితాలలో నల్గొండ పట్టణంలోని రామగిరి ఎస్ ఆర్ కాలేజ్ బ్రాంచ్ విద్యార్థులు ఆల్ ఇండియా ఉత్తమ స్థాయి ర్యాంకులు సాధించారు. రమావత్ చంటి ఆల్ ఇండియా 398 ర్యాంక్ (266132101) , రామావత్ విజయ్ కుమార్ ఆల్ ఇండియా 1392 వ ర్యాంక్(266135454) , లావుడి రేవంత్ 2714 వ ర్యాంక్(266136438) సాధించి ఎస్ ఆర్ కాలేజ్ జిల్లాలోని అగ్రగామి గా నిలిచింది.అతున్నత ర్యాంకులు సాధించిన విద్యార్థులని చైర్మెన్ వరదారెడ్డి డైరెక్టర్ సంతోష్ రెడ్డి సీఈఓ సురేందర్ రెడ్డి జోనల్ శ్రీనివాస రెడ్డి తో పాటు ప్రిన్సిపల్స్ మనోజు రెడ్డి , రూప. , azi సతీష్‌రెడ్డి బీరప్ప ఉపాధ్యబృందం తదితరులు అభినందించారు.

# రైతులకు అందుబాటులో పచ్చి రొట్టె ఎరువులు

ప్రజాస్ఫూర్తి , జన్నారం : రైతులకు పంటల ప్రోత్సాహకంగా ప్రభుత్వం సబ్సిడీపై ఇచ్చే పచ్చిరొట్ట ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భూసారాన్ని పెంపొందించుకోవాలని మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్ సూచించారు.జిలుగు 30 కేజీ ల బస్తా ధర 2452,జనుము 40 కేజీ ల బస్తా ధర 3110,పిల్లి పెసర 20 కేజీ ల బస్తా ధర 1970, ఒక బస్తా ద్వారా సుమారు రెండున్నర ఎకరాల వరకు విత్తనం వేయవచ్చని అన్నారు.

# సినిమా




## వరుస ప్రయోగాలు..
# నటిగా పరిణతి!

**రిస్క్‌లంటే భయం లేదు.. వైవిధ్యమే లక్ష్యం**

హైదరాబాద్, సినీ డెస్క్: సాధారణంగా అగ్రశ్రేణి కథానాయికలు తమ కెరీర్‌లో 'సేఫ్ జోన్'లో ఉండటానికే మొగ్గు చూపుతారు. గ్లామర్ పాత్రలు, కమర్షియల్ చిత్రాలకు ప్రాధాన్యమిస్తూ, తమ స్టార్ ఇమేజ్‌ను కాపాడుకునే ప్రయత్నం చేస్తుంటారు. కానీ, మలయాళీ భామ అనుపమ పరమేశ్వరన్ మాత్రం ఇందుకు భిన్నం. కెరీర్ ఆరంభంలో 'పక్కింటి అమ్మాయి'గా ముద్ర వేయించుకున్న ఈ తార, ఇప్పుడు నటిగా తనదైన ముద్ర వేసే సవాలుతో కూడిన పాత్రల వైపు అడుగులు వేస్తోంది. తాజాగా విడుదలైన 'మరీచిక' ఈ విషయాన్ని మరోసారి స్పష్టం చేసింది. 'మరీచిక'లో వైవిధ్యం.. 'మరీచిక'లో అనుపమ పోషించిన 'వెంకటలక్ష్మి' పాత్ర సాధారణ కథానాయికల తరహాలో ఉండదు. ఒకవైపు అమాయకత్వం.. మరోవైపు లోతైన మానసిక సంఘర్షణ.. ఇలా రెండు భిన్న కోణాలను ఒకే పాత్రలో ఆమె అద్భుతంగా ఆవిష్కరించారు. పళ్లకు క్లిప్స్, కళ్లద్దాలతో ఒక లుక్‌లో, ఆపై ఆధునిక వస్త్రధారణలో మరో కోణంలో కనిపించి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు. పాత్రలోని గంభీరతను, భావోద్వేగాలను పండించడంలో అనుపమ చూపిన ప్రతిభపై సినీ విశ్లేషకులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ప్రయోగాలే బాటగా.. 'కార్తికేయ 2', 'కిష్కింధకాండ' వంటి భారీ విజయాల తర్వాత, సాధారణంగా ఎవరైనా కమర్షియల్ ఫార్ములాకే కట్టుబడి ఉంటారు. కానీ, అనుపమ మాత్రం అందుకు భిన్నంగా 'పరద', 'బైసన్', 'లాక్‌డౌన్', ఇప్పుడు 'మరీచిక' వంటి విభిన్న చిత్రాలను ఎంచుకుంటూ తనదైన బాటలో నడుస్తోంది. కేవలం కథానాయకుడి చుట్టూ తిరిగే గ్లామర్ పాత్రల కంటే, కథను నడిపించే, నటనకు ఆస్కారమున్న బలమైన పాత్రలకే ఆమె ప్రాధాన్యమిస్తోంది. రిస్క్ తీసుకున్నా.. గుర్తింపు ముఖ్యం కెరీర్ ఊపందుకున్న సమయంలో ప్రయోగాలు చేయడం అంటే కత్తిమీద సాము వంటిది. ఒక చిన్న పొరపాటు జరిగినా మార్కెట్‌పై ప్రభావం పడుతుందనే భయం చాలామందిలో ఉంటుంది. అయితే, అనుపమ ఆ భయాలను పక్కనబెట్టి, రిస్క్ తీసుకునేందుకు సిద్ధపడుతోంది. సినిమా ఫలితం ఎలా ఉన్నా, పాత్రకు న్యాయం చేయడంలో ఆమె చూపే నిబద్ధత పరిశ్రమలో ఆమెను ప్రత్యేకంగా నిలబెడుతోంది. 'మరీచిక' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందనేది పక్కన పెడితే, నటిగా అనుపమ మరో మెట్టు ఎక్కిందన్నది మాత్రం వాస్తవం.




## ఇన్‌స్టాలో వచ్చే వాటిలో
# 90 శాతం అబద్ధాలే

**: బాబీ డియోల్**

వరుస సినిమాలతో టాలీవుడ్ ప్రేక్షకులకు కూడా దగ్గరయ్యారు బాలీవుడ్ నటుడు బాబీ డియోల్. ప్రస్తుతం ఆయన అలియా భట్ 'ఆల్ఫా' చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమా ప్రారంభం నుంచి అలియాతో ఆయనకు విభేదాలు వచ్చాయని ఇటీవల రూమర్స్ మొదలయ్యాయి. తాజాగా ఈ ప్రచారంపై బాబీ డియోల్ ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. ''ఈ ప్రచారానికి సంబంధించిన ఓ స్క్రీన్‌షాట్‌ను నాకు షేర్ చేశారు. అది చూసి ఆశ్చర్యపోయా. జనాలు ఎంత ఖాళీగా ఉన్నారో అది చూశాక అర్థమైంది. నేను రణ్‌బీర్ కపూర్‌తో కలిసి 'యానిమల్' చేశా. ఇప్పుడు అలియాతో కలిసి చేస్తున్నా. వాళ్లిద్దరూ నాకు ఎంతో ఇష్టమైన నటీనటులు. ముఖ్యంగా అలియా చాలా కష్టపడుతోంది. యాక్షన్ సన్నివేశాల కోసం ప్రత్యేక శిక్షణ తీసుకుని సిద్ధపడుతోంది. మేమంతా ఇంత ప్రశాంతంగా పని చేసుకుంటుంటే ఇలాంటి రూమర్స్ ఎందుకు రాస్తారో అర్థం కావడం లేదు. పైగా నా కోపాన్ని తగ్గించడం కోసం ఆదిత్య చోప్రా నాకు మరో సినిమా ఆఫర్ చేశారని కూడా రాశారు. ఇలా రూమర్స్ సృష్టించిన వారందరికీ నేను నిజాలు నిరూపించలేను కదా..! ఇన్‌స్టాలో వచ్చే 90 శాతం వార్తలు అబద్ధాలే ఉంటాయి'' అని బాబీ డియోల్ అన్నారు. అలియా భట్, శార్వరీ వాఘ్ ప్రధాన పాత్రల్లో 'ఆల్ఫా' చిత్రం తెరకెక్కుతోంది. వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్‌లో భాగంగా ఈ చిత్రాన్ని ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నారు. శివ్ రావేల్ దర్శకత్వం వహిస్తున్నారు. జులై 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో అనిల్ కపూర్, బాబీ డియోల్ కీలకపాత్రలు పోషిస్తున్నారు.

## ప్రేక్షకులు దేవుళ్లు..
# సినిమా ఓ సేవ

**: జాన్వీ కపూర్**

సినిమా చూసే ప్రేక్షకులు దేవుళ్లతో సమానమని త్వరలో విడుదల కానున్న 'పెద్ది' సినిమా హీరోయిన్ జాన్వీ కపూర్ అభిప్రాయపడింది. సినిమా తీయడం వారికి చేసే ఓ గొప్ప సేవ అని వ్యాఖ్యానించింది. వారి అభిప్రాయాలే నటీనటులను మరింత రాటుదేలేలా చేస్తాయని తెలిపింది.

**అవే మమ్మల్ని మెరుగుపరుస్తాయి**

ప్రేక్షకులను అలరించడానికే తాము నిరంతరం శ్రమిస్తామని జాన్వీ పేర్కొంది. సోషల్ మీడియాలో కొందరు సినిమా చూడకుండానే పెదవి విరుస్తుంటారని, అయినా వారి అభిప్రాయాలను తాము పూర్తిగా కొట్టిపారేయలేమని చెప్పింది. ప్రేక్షకుల అభిప్రాయాలు ఎంత కఠినంగా ఉన్నా.. అవి తమ పనితీరును మెరుగుపరుచుకోవడానికి ఎంతో సాయపడతాయని వివరించింది.

**నిజాయతీ ఉంటే సినిమా ఆడుతుంది**

మంచి ఉద్దేశంతో పూర్తి హార్డ్ వర్క్‌తో, నిజాయతీగా తీసే ఏ సినిమా అయినా కచ్చితంగా ప్రేక్షకులకు చేరుతుందని జాన్వీ ధీమా వ్యక్తం చేసింది. జనం తొందరగా ఒక అంచనాకు వచ్చేసినప్పటికీ సినిమాలో దమ్ముంటే ఆదరిస్తారని చెప్పింది. ప్రేక్షకులు ఇచ్చే ప్రతి ఫీడ్‌బ్యాక్‌ను మనస్ఫూర్తిగా స్వీకరిస్తానని స్పష్టం చేసింది.

**'పెద్ది'పై నమ్మకం**

బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రామ్ చరణ్ హీరోగా వస్తున్న 'పెద్ది' సినిమాలో జాన్వీ నటించిన విషయం తెలిసిందే. ఈ భారీ చిత్రం జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇందులో శివరాజ్‌కుమార్, బొమన్ ఇరానీ, జగపతిబాబు వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. బాలీవుడ్‌లో ఇటీవల వరుణ్ ధావన్‌తో కలిసి 'సన్నీ సంస్కారీ కీ తులసీ కుమారీ' సినిమాలో మెరిసిన ఈ భామ 'పెద్ది' ఎంతో నమ్మకంతో ఉంది.



## మగధీర సెట్స్‌లో
# రామ్ చరణ్ అల్లరి

**కాజల్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్!**



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ కాంబినేషన్‌లో వచ్చిన 'మగధీర' చిత్రం తెలుగు సినిమా చరిత్రలోనే ఒక ట్రెండ్ సెట్టర్‌గా నిలిచింది. ఈ సినిమా షూటింగ్ సమయంలో సెట్స్‌పై జరిగిన ఒక క్రేజీ అండ్ ఫన్నీ సీక్రెట్‌ను కాజల్ అగర్వాల్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో బయటపెట్టింది. షూటింగ్ గ్యాప్‌లో రామ్ చరణ్ తనను ఎలా ఆటపట్టించేవాడో కాజల్ గుర్తుచేసుకుంది. రామ్ చరణ్ తన సొంత గుర్రం 'బదల్'ను షూటింగ్‌కు తీసుకువచ్చాడు. షూటింగ్ బ్రేక్‌లో తనను ఆ గుర్రంపై ఊరేగించడం ఒకెత్తయితే, ఆ తర్వాత చరణ్ చేసిన అల్లరి మరో ఎత్తు అని కాజల్ పేర్కొంది. సెట్‌పై తాను ఎప్పుడు కనిపించినా రామ్ చరణ్ తన గుర్రం పేరు "బదల్.. బదల్" అని పదేపదే గట్టిగా పిలుస్తూ తనను టీజ్ చేసేవాడని చెప్పుకొచ్చింది. ఆ టైంలో చరణ్ చేసిన ఫన్నీ కామెంట్లు, ఆటపట్టించిన విధానం ఇప్పటికీ తన గుండెల్లో అలాగే గుర్తుండిపోయాయని కాజల్ ఆనందం వ్యక్తం చేసింది.

## మరో గానకోకిల అస్తమయం..
# సుమన్ కళ్యాణ్‌పూర్ ఇకలేరు

* ముంబైలో కన్నుమూసిన సుమన్ కళ్యాణ్‌పూర్
* లతా మంగేష్కర్‌తో పోలిక తెచ్చుకున్న గాయనిగా ప్రసిద్ధి
* 2023లో పద్మభూషణ్ పురస్కారం
* రాజకీయ, సంగీత ప్రముఖుల సంతాపం



## అల్లు అర్జున్ 'రాకా'లో
# మలయాళ నటి..



అల్లు అర్జున్ హీరోగా కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ తెరకెక్కిస్తున్న చిత్రం 'రాకా' (Raaka). ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఇందులో మలయాళ నటి ఫెమినా జార్జ్ భాగమయ్యారు. ఇటీవల ఓ సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొన్న ఫెమినా.. తాను ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో చేరినట్లు స్వయంగా వెల్లడించారు. "నేను అసలు 'రాకా' లాంటి పెద్ద ప్రాజెక్ట్‌లో భాగమవుతానని ఊహించలేదు. నా కెరీర్‌లో ఇప్పటివరకు చేసిన వాటిల్లో ఇది అత్యంత భారీ సినిమా. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంటానని ఎప్పుడూ అనుకోలేదు. ఆయన నటించిన 'హ్యాపీ' నేను చూసిన మొదటి అల్లు అర్జున్ చిత్రం. అప్పటినుంచే ఆయనకు పెద్ద ఫ్యాన్ అయ్యాను. ఈ సినిమాలో నా పాత్ర నిడివి చిన్నదే అయినా.. ఇంత గొప్ప ప్రాజెక్ట్‌లో భాగం కావడం కల నిజమైనట్లుగా ఉంది" అని ఫెమినా జార్జ్ తెలిపారు. తాను ఇటీవల 'డిస్కో' సినిమా షూటింగ్ పూర్తి చేసుకోగానే 'రాకా' టీమ్ నుంచి ఫోన్ వచ్చిందని ఆమె చెప్పారు. మోడల్ అయిన ఫెమినా 2021లో నెట్‌ఫ్లిక్స్ సూపర్ హీరో చిత్రం 'మిన్నల్ మురళి'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. ఈ సినిమాలో అల్లు అర్జున్‌కు జోడీగా దీపికా పదుకొణె నటిస్తోన్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఫెమినా కూడా భాగమయ్యారు. దీంతో ఎప్పటినుంచో వస్తున్న వార్తలకు మరింత బలం చేకూరుతోంది. ఇందులో నలుగురు హీరోయిన్స్ ఉంటారని, అందరూ కీలకపాత్రల్లో కనిపిస్తారంటూ జోరుగా ప్రచారం జరుగుతోంది.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.